తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ గురువారం 22-02-2024 పేజీలు-12

## జగజ్యోతికి 14రోజుల రిమాండ్

### ఉస్మానియా నుంచి డిశ్చార్జ్

హైదరాబాద్,ఫిబ్రవరి21: కాంట్రాక్టరు నుంచి రూ.84 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జగజ్యోతిని నాంపల్లి కోర్టులో ఏసీబీ అధికారులు హాజరు పర్చారు. ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం ఏసీబీ కోర్టులో న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టగా.. 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం ఆమెను చంచల్‌గూడ జైలుకు తరలించారు. మంగళవారం జగజ్యోతి నివాసంలో సోదాలు చేసిన అధికారులు రూ.65,50,000 నగదు, రూ.1,51,08,175 విలువైన 3.639 కిలోల బంగారం, ప్లాట్లు, వ్యవసాయ భూములకు సంబంధించి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. భూముల విలువ అంచనా వేయాల్సి ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ

మిగతా 2లో..

## త్వరలో ఫ్రీ కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్

**గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలను త్వరలో ప్రారంభిస్తాం**
**ఆటో డ్రైవర్లకు రూ. 12 వేలు ఇస్తాం**
**ధరణి పోర్టల్ స్థానంలో త్వరలోనే కొత్త పోర్టల్**
**ప్రభుత్వ భూములను కాజేసిన వారిపై కఠిన చర్యలు**
**మంత్రి శ్రీధర్ బాబు కీలక విషయాలు వెల్లడి**

హైదరాబాద్,ఫిబ్రవరి21: ధరణి పోర్టల్ స్థానంలో త్వరలోనే కొత్త పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఫేక్ డాక్యూమెంట్స్‌తో ప్రభుత్వ భూములను కాజేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వాడే

మిగతా 2లో..

## కృష్ణా, తుంగభద్ర నదులే పాలమూరు జిల్లాకు జీవనాధారం

**360 రోజులు నీటిని ఉపయోగించుకునేలా పాలమూరు ప్రాజెక్ట్**
**మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి**

హైదరాబాద్,ఫిబ్రవరి21: కృష్ణా తుంగభద్ర నదులే పాలమూరు జిల్లాకు జీవనాధారం అని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 360 రోజులు నీటిని ఉపయోగించుకునేలా కేసీఆర్ పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ తలపెట్టారు. కొడంగల్, నారాయణ పేటకు నీరు ఇవ్వడానికి పాలమూరు నుంచి రెండు కెనాల్స్ను ప్రతిపాదించారు. ప్రస్తుతం పాలమూరు - రంగారెడ్డిలో కేవలం 7 నుంచి 10 శాతం పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. ఆ పనులు పూర్తిచేస్తే కొడంగల్, నారాయణ పేటకు గ్రావిటీ ద్వారా నీరు

మిగతా 3లో..



# వన దేవతల జన జాతర

## వన, జన జాతర ప్రారంభం

**బుధవారం నుండి నాలుగు రోజులపాటు సాగనున్న జాతర**
**బుధవారం పైడిత రాజు జంపన్న రాకతో ప్రారంభం**
**24న భక్తులు ముక్కులు అప్పజెప్పడంతో ముగింపు**

ఉత్తర తెలంగాణ బ్యూరో చీ ఫ్ బందెల రాజశేఖర్
ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 21

తెలంగాణలో రెండు సంవత్సరాలకు ఒక్కసారి, మాఘ శుద్ పౌర్ణమి రోజున ఎంతో ప్రతిష్టమ్మకంగా జరిగే మేడారం మహా జాతర ఎంతో విశిష్టమైనది. ప్రపంచవ్యప్తంగా ప్రఖ్యాతిగాంచిన జాతరే ఈ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర. నేటి నుండి నాలుగు రోజులపాటు సాగుతుంది ఈ జాతర.ఒక్కోరోజు ఒక్కో ఘట్టంతో అటవీ ప్రాంతం మొత్తం మారు మ్రోగిపోతుంది.అశేషామైన భక్త జనవాహిని మధ్య,భావోద్వేగ సమ్మేళనం మధ్య, సారలమ్మను ఇవాళ మేడారంలో గద్దె మీద ప్రతిష్టిస్తారు.అత్యంత రహస్యంగా కోయ పూజారులు పూజలు చేశాక.. కన్నేపల్లి నుండి జై సారలమ్మ. జైజై సారలమ్మ

మిగతా 2లో..

**దక్షణాది భారత దేశంలో మహా కుంభమేళగా పిలవబడి వన దేవతల జన జాతర బుధవారం నుండి ఆరంభమైంది. బుధవారం మొదటి రోజు వనదేవతలైన పవిత్ర రాజు జంపన్న రాకతో ప్రారంభమై ఈనెల 24 తో ముగియనుంది. నేడు సారమ్మ రేపు సమ్మక్క రాకతో మేడారం దక్షిణాది రాష్ట్రాలైన ఐదు రాష్ట్రాల నుండి వచ్చే లక్షలాది కోట్లాది భక్తులతో మేడారం ప్రాంతం కిక్కిరిసిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ పండుగను ఈ జాతరను రాష్ట్ర పండుగ నిర్వహించడంతో అధికార యంత్రాంగం పోలీస్ బందోబస్తు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించింది.ఐదు రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తుల రాకతో మేడారం ప్రాంతం చిక్కిరిసిపోతుంది.**

## యధాతథంగా బస్‌ఛార్జీలు

ప్రత్యేక బస్సుల్లో అదనపు చార్జీలు లేవు: ఎండి

హైదరాబాద్,ఫిబ్రవరి21: తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమక్క - సారక్క జాతర బుధవారం నుంచి ప్రారంభమైంది. మేడారం జాతరకు టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఈనెల 18 నుంచి 25 వరకు ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించామని... ఎలాంటి అదనపు చార్జీలు వసూలు చేయట్లేదని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు.ఈ విషయంపై టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ.. మేడారం జాతరకు ఆర్టీసీ 6000 ప్రత్యేక బస్సులు నడుపుతోందన్నారు. మేడారం జాతరలో 51 బేస్ పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు.

# వన దేవతల జన జాతర

మొదటిపేజీ తరువాయి..

జన సద్రోహం మధ్య జై జైలు కొడుతూ సారలమ్మ తల్లి ప్రతిష్టాపన జరుగుతుంది. సమ్మక్క %--% సారలమ్మ మహా జాతరలో జరిగే ప్రతి ఘట్టానికి ఒక్కో ప్రత్యేకత ఉంది. అమ్మవార్లకు ఎంతో ప్రీతిపాత్రమైన మాఘ శుద్ధ పౌర్ణమికి ముందు బుధవారం రోజును, వన దేవతల వారంగా అక్కడి ప్రజలు భావిస్తారు.. ఈరోజు మేడారం, కన్నెపల్లి, కొండాయి, పూనుగొండ్లలో జాతరకు శ్రీకార కార్యక్రమం జరుగుతుంది. నాలుగు ప్రాంతాల్లోనూ వన దేవత పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు జాతర ఘన లాంఛనంగా మొదలవుతుంది. ఈ మేడారం మహా జాతరకు సరిగ్గా వారం ముందు జరిగే ఈ పూజా కార్యక్రమాలను మండమెలిగె అనే పేరుతో పిలుస్తారు. మండమెలిగె పూజ కార్యక్రమం పూర్తయితే జాతర మొదలైనట్లేనని అక్కడి ఆదివాసీలు భావిస్తారు. ఈ రోజు నుంచి ఆదివాసీల ఇళ్లల్లో పండుగ రోజులు ప్రారంభం అవ్వడంతో బంధువులు వారి ఇంటికి వస్తారు. ఈ మేడారం మహా జాతర ఇవాళ్టి నుండి ఈ నెల 24 వరకు జరుగుతుంది.

**మేడారం మహా జాతర విశేషాలు:**

ఈ మేడారం మహా జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం జాతరకు పేరుంది.

రెండేళ్లకోసారి జరిగే ఈ మేడారం మహా జాతరకు ప్రతి యేటా కోట్లాది సంఖ్యలోభక్తులు హాజరు అవుతుంటారు.ఈ యేటా ఇంకా మరింత సంఖ్య పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేసింది.ఈ మేడారం మహా జాతరలో ప్రధానంగా ఈ నాలుగు రోజులు, నాలుగు ఘట్టాలు ఉంటాయి.కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకురావడంతో ఈ మేడారం మహా జాతర ఊపందుకుంటుంది.సారలమ్మను ఈరోజు సాయంత్రం జంపన్నవాగు మీదుగా మేడారంలోని గద్దెల వద్దకు తీసుకువస్తారు.

సారలమ్మ జాతర గద్దె పైకి రాకముందే ఏటూరునాగారం మండలం, కొండాయి నుంచి గోవిందరాజును, అలాగే మహబూబాబాద్ జిల్లా, పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజును కాలినడక ద్వారా మేడారం తీసుకొచ్చి జాతర గద్దెలపై ప్రతిష్ఠిస్తారు.జాతర సందర్భంగా సమ్మక్క, పగిడిద్దరాజులకు ఆదివాసీ సంప్రదాయం ప్రకారం కోయ పూజారులు వివాహం జరిపిస్తారు.ఈ మేడారం మహా జాతరకు ఒక రోజు ముందు అంటే మంగళవారం పగిడిద్దరాజును ఆయన స్వస్థలమైన పూనుగొండ్లలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా తయారుచేసి వేడుకను నిర్వహించారు.బుధవారం మధ్యాహ్నం వరకు వడ్డె ఇంటి నుంచి పసుపు, కుంకుమ, కొత్త బట్టలతో పగిడిద్దరాజును మేడారం ఆలయానికి చేరుకుంటారు. బయల్దేరే ముందు యాటను బలిచ్చి, ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.మంగళవారం రాత్రి తాడ్వాయి మండలం లక్ష్మీపురం గ్రామానికి చేరుకుని అక్కడ పెనక వంశీయుల ఇంటి వద్ద బస చేసిన పగిడిద్దరాజు ఇవాళ సాయంత్రం గద్దెలపై ప్రతిష్టించబడతారు.

**ఈ మేడారం జాతరలో,నాలుగు రోజులే కీలకమైనవి:**

బుధవారం జాతర ప్రారంభం అవుతుంది. మొదటిరోజు కన్నెపల్లి నుంచి సారలమ్మ జాతర గద్దెపైకి చేరుతుంది. రాత్రి పూనుగొండ్ల నుంచి మేడారానికి చేరుకున్న పగిడిద్ద రాజును, కొండాయి నుంచి గోవిందరాజును,గద్దెలపైకి చేరుకుంటారు. దీంతో మేడారం మహాజాతర లాంఛనంగా ప్రారంభం అవుతుంది. రెండో రోజు గురువారం చిలకలగుట్టపై నుంచి సమ్మక్కను ప్రభుత్వ లాంఛనాలతో గద్దెపైకి తీసుకొస్తారు. సమ్మక్క గద్దెలపైకి చేరటంతో జాతర పతాక స్థాయికి చేరుకుంటుంది. మూడో రోజు శుక్రవారం, ఈ రోజే ప్రత్యమైన రోజు,గిరిజనుల ఆరాధ్యదైవాలైన సారలమ్మ, సమ్మక్కలు జాతర గద్దెపైకి చేరటంతో శుక్రవారం తల్లులకు మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు భారీగా, తండుపతండాలుగా తరలివస్తారు. నాలుగో రోజు శనివారం గద్దెలపై ఉన్న తల్లులను మొక్కులు అనంతరం సాయంత్రం 6 గంటల తర్వాత సమ్మక్క చిలుకలగుట్టకు, సారలమ్మ కన్నెపల్లికి, పగిడిద్ద రాజు పూనుగొండ్లకు, గోవిందరాజులు కొండాయికి తిరుగు పయనం అవుతారు. దీంతో మేడారం మహాజాతర ముగుస్తుంది. మహాజాతరకు వచ్చే భక్తులంతా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఈ వాగులోనే పుణ్యస్నానాలు చేసిన తర్వాతే తల్లుల దర్శనానికి వెళ్లటం సంప్రదాయంగా వస్తోంది. ఇసుక వేస్తే రాలనంతగా జనంతో జంపన్నవాగు ప్రయాగ్‌రాజ్‌లోని గంగ, యమున నదుల్లో జరిగే కుంభమేళాను తలపిస్తుంది. దీంతో ఈ మేడారం మహా జాతర తెలంగాణ కుంభమేళాగా మేడారం జాతరను పిలుస్తున్నారు.

# ఆరుగ్యారెంటీలపై స్పష్టత ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2500 ఎప్పటి నుంచి ఇస్తారన్నారు. ఆరు గ్యారెంటీలు అయ్యేది కాదు.. పోయేది కాదని ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారో ప్రజలకు చెప్పారా?.. ఆరు గ్యారెంటీలను ఎప్పటి నుంచి.. ఏరకంగా అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే బిఆర్ఎస్, కాంగ్రెస్ ఆరోపణలు, ప్రత్యారోపణలు చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ ఛార్జిషీట్ ప్రకటించింది. ఛార్జిషీట్ల ఆధారంగా కేసులు ఎందుకు నమోదు చేయలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఛార్జిషీట్ నిజమైతే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు ఎందులు లేవని ఆయన ఆడిగారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకటే.. రెండు కుటుంబ పార్టీలేనని కిషన్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తో పోటీ పడాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ కు ఈ ఎన్నికల్లో పోటీకి ఎలాంటి అజెండా లేదని చెప్పారు. బిఆర్ఎస్ ఒక్క సీటు రాకున్నా జనానికి వచ్చే నష్టం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి ఎవరో తెలియదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ లో అన్ని ఎంపి సీట్లు గెలుస్తున్నామని ఆయన వెల్లడిచారు. కర్నాటకలో 25 సీట్లు బిజెపి గెలవబోతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ 3-4 సీట్లు గెలిచినా రాష్ట్రానికి ప్రయోజనం ఉండదని చెప్పారు. మోడీని మ-రోసారి ప్రధాని కాకుండా ఎవరూ ఆపలేరని కిషన్ రెడ్డి జోస్య చెప్పారు. తెలంగాణలో అత్యధిక సీట్లు బిజెపి గెలవకుండా ఏ శక్తి అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. అలవికాని హామీలిచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. సోనియా కుటుంబానికి సేవ తప్ప.. హామీల అమలుపై కాంగ్రెస్ కు దృష్టి లేదని చెప్పారు. హమీలు నెరవేర్చడానికి ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణకు సంబంధించినవి కావు.. దేశానికి సంబంధించిన ఎన్నికలని అన్నారు. ప్రజలంతా నరేంద్రమోదీని ఆశీర్వదించాలని కోరారు. మన పిల్లల కోసం, దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం మోదీని ఎన్నుకోవాలని సూచించారు. 2013లో తెలంగాణ సాధన కోసం ఇక్కడ నుంచే ప్రారంభించిన పోరు యాత్ర తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించింది. అప్పుడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. తెలంగాణలో కూడా మార్పు రావడమే లక్ష్యంగా విజయ సంకల్ప యాత్ర చేస్తున్నామన్నారు. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లు కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటే.. ఇప్పుడు రాహుల్ గాంధీ తెలంగాణను దోచుకొని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి వాడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీకి ట్యాక్స్ కడుతుందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదలకు 4 కోట్ల ఇండ్లు కట్టించిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే అవినీతి, కుంభకోణాలే ఉంటాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్? రెడ్డి విమర్శించారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నరేంద్ర మోదీ దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో మోదీ ప్రభుత్వం అణచివేసిందన్నారు. పేద ప్రజల కష్టాల తీర్చడానికి నరేంద్ర మోదీ పని చేస్తున్నారని చెప్పారు. దేశంలో కరెంటు కోతలు, ఎరువుల కోరతలు లేవని కిషన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అలివి కాని హామీలతో అధికారంలోకి వచ్చిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. తాను ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి కరెంటు బిల్లులు కట్టొద్దన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు అతీగతీ లేదని విమర్శించారు. తాను రాగానే రైతులకు రుణమాఫీ, ఎకరానికి రూ.15,000, మహిళలకు రూ.2500 ఇస్తా అని చెప్పారు. మహాలక్ష్మి లేదు.. మహారాజు లేదు.. వాళ్లు మాత్రం కుర్చీలో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ, అవినీతి, ప్రజలను మోసం చేసే పార్టీలని ఆరోపించారు. ఎన్నికల షెడ్యూల్ కు గడువు మరో 30 రోజులే ఉందని, అందుకే 15 రోజుల్లోనే హామీలను అమలు చేసి కాంగ్రెస్ పార్టీ తన చిత్తుశుద్ధిని నిరూపించుకోవాలని ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్నికల కోడ్ సాకు చూపి హామీలు అమలు చేయకుంటే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని బండి సంజయ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని చూస్తుంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసేలా కనిపిస్తోందన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. '6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. 70 రోజుల గడువు ముగిసింది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశముంది. ఆలోపే ఇచ్చిన హామీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. జీతాలకే డబ్బుల్లేవు. 2 నెలల్లోనే రూ.10 వేల కోట్ల అప్పు తీసుకొచ్చి జీతభత్యాలు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎట్లా అమలు చేస్తుందో ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో 17కు 17 ఎంపీ సీట్లలో బీజేపీని గెలిపిస్తే కేంద్రం వద్దకు వెళ్లి తెలంగాణకు అధిక నిధులు తీసుకొచ్చేందుకు అవకాశం ఉంది. రాముడు, మోదీ బీజేపీ వైపు ఉన్నారు. ప్రజలు ఎటువైపు ఉంటారో తేల్చుకోవాలని' అన్నారు. కొమరం భీం విజయ సంకల్పయాత్రలో భాగంగా బుధవారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లాకు వచ్చారు. అనంతరం బండి సంజయ్ కుమార్ స్థానిక ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ లతో కలిసి నిర్మల్ లోని వెయ్యి ఊడల మర్రిని సందర్శించారు. రాంజీగోండు స్మారక కేంద్రం వద్ద ఒక వర్గానికి చెందిన వ్యక్తి సమాధి ఉండటంతో స్థానికులంతా బండి సంజయ్ ను కలిసి ఫిర్యాదు చేశారు. మహేశ్వర్ రెడ్డితో కలిసి అక్కడికి వెళ్లి రాంజీగోండు స్మృతీ కేంద్రం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'ఒక వర్గం ఓట్ల కోసం ఆదివాసీల చరిత్రను తెరమరుగు చేసే కుట్ర చేస్తారా అని మండిపడ్డారు. గతంలో కెసిఆర్ వెయ్యి ఊడల మర్రిని నిర్లక్ష్యం చేశారని అన్నారు. అక్కడే తాము స్మారకం నిర్మిస్తామని అన్నారు. అక్కడి నుండి బీజేపీ నేతలతో కలిసి బోథ్ నియోజకవర్గం వెళ్లిన బండి సంజయ్ విజయ సంకల్ప యాత్రలో పాల్గొని ప్రసంగించారు. 'నిజాం, బ్రిటీషర్లను ఉరికించిన పోరాట యోధుడు రాంజీగోండు. అలాంటి యోధుడితోపాటు వెయ్యి మందిని చెట్టుకు ఉరేసిన పాలకులు నిజాం రాజులు. ఆ ప్రాంతాన్ని స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాల్సిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు దానిని వేరే చోటుకు తరలించాల నుకోవడం దుర్మార్గం. వచ్చే ఏడాదిలోపు అదే స్థలంలోనే రాంజీగోండు స్మృతి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమై భూమి పూజ చేసి వచ్చినట్లు వెల్లడించారు. గతంలో కేసీఆర్ ఇట్లనే ఒక వర్గం ఓట్ల కోసం కక్కుర్తి పడి రాంజీగోండుసహా వెయ్యి మంది పోరాట యోధుల చరిత్రను కనుమరుగు చేయాలనుకున్నరు. చివరకు బీఆర్ఎస్ పార్టీ చరిత్రను ప్రజలు తెరమరుగు చేశారు. కాంగ్రెస్ కూడా ఇట్లనే చేస్తే ఆ పార్టీని బొంద పెట్టేందుకు సిద్ధం. నిర్మల్ లో ఎవరైనా ఇబ్బంది పెట్టాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. వెయ్యి ఉరుల మర్రి కంటే ఒక వర్గం వాళ్ల సమాధి ముఖ్యమా? కాంగ్రెస్ నేతలు తేల్చుకోవాలన్నారు. బీజేపీ నిర్మించే రాంజీగోండు స్మృతీ కేంద్రం నిర్మాణానికి సహకరించాలని' కోరారు. ఆర్థిక ప్రగతిలో 10వ స్థానంలో ఉన్న భారత్ ను 5వ స్థానానికి చేర్చిన ఘనత మోదీదే. ఈ దేశంలో 80 కోట్ల మందికి ఉచితంగా బియ్యం ఇస్తున్నారు. కోట్లాది గ్యాస్ కనెక్షన్లు, టాయిలెట్లు నిర్మించిన నేత మోదీ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు పనీపాట లేదని.. కొత్త స్కాచ్ బాటిల్ టేస్ట్ చూడటానికే ఢిల్లీ వెళుతున్నారని సెటైర్లు వేశారు. ఆయనతో చర్చలు జరపాల్సిన ఖర్మ బీజేపీకి లేదని, అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్ తో పొత్తు పెట్టుకోలేదు. ప్రజలు ఛీత్కరించిన పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ మాకెందుకని అన్నారు. మోదీ వచ్చాక కనీస మద్దతు ధరను రెట్టింపు చేసి రైతులకు మేలు చేశారు. అట్లాగే యూరియా, డీఏపి వంటి ఎరువుల సబ్సిడీ పేరిట వరి పంటవేసే రైతులకు ఎకరాకు దాదాపు రూ 24 వేలు, పత్తి పంటకు రూ.16 వేలకుపైగా సబ్సిడీ ఇస్తున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని మాట తప్పుతోంద న్నారు. జీతాలకే డబ్బుల్లేని పరిస్తితి ఉంటే... ఇచ్చిన హామీలను ఎట్లా అమలు చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

## త్వరలో ఫ్రీ కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్

మొదటిపేజీ తరువాయి..

వారి నుంచి ఛార్జీలు వసూలు చేయబోమని తెలిపారు. గ్యాస్ సిలిండర్లపై రూ.500 రాయితీ ఇస్తామన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలోని 17 స్థానాలకు గానూ 17 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పామని, అందులో భాగంగా ఇప్పటికే రెండు అమలు చేశామన్నారు. త్వరలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేస్తామన్నారు. అలాగే ఆటో డ్రైవర్ల కు రూ. 12 వేలు ఇస్తామని తెలిపారు. గత ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చినవి ఎన్ని అమలు చేసిందో చెప్పాలన్నారు



మంత్రి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు వేస్తున్నామన్నారు. అభివృద్ధి కాంక్షించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడే వారిని పార్టీ లోకి ఆహ్వానిస్తుమని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

## జగజ్యోతికి 14రోజుల రిమాండ్

మొదటిపేజీ తరువాయి..

ఆమెకు ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. ఇకపోతే ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి జ్యోతి రెండు రోజుల డ్రామాకు తెర పడింది. కాసేపటి క్రితమే జ్యోతిని ఉస్మానియా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ట్రైబల్ వెల్ఫేర్‌లో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు జ్యోతి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన విషయం తెలిసిందే. అయితే ఆరోగ్యం బాగోలేదంటూ లేడీ ఆఫీసర్ ఆసుపత్రిలో చేరారు. ఏసీబీకి పట్టుబడిన వెంటనే అస్వస్థత పేరు చెప్పి జ్యోతి ఆస్పత్రిలో చేరారు. చికిత్స కోసం జ్యోతిని ఉస్మానియా ఆస్పత్రికి ఏసీబీ అధికారులు తరలించారు. జ్యోతి ఆరోగ్యంగా ఉందంటూ ఉస్మానియా వైద్యులు బుధవారం డిశ్చార్జ్ చేశారు. ఆ వెంటనే లేడీ అధికారిణిని ఏసీబీ న్యాయస్థానం ముందు అధికారులు హాజరుపర్చారు. అయితే 24 గంటలు దాటిన మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చలేదు కాబట్టి రిమాండ్ రిజెక్ట్ చేయాలని జ్యోతి తరుపు న్యాయవాది వాదించారు. జ్యోతికి అనారోగ్య సమస్య కారణంగా హాస్పిటల్‌లో అడ్మిట్ చేశామని కోర్టుకు ఏసీబీ చెప్పింది. అరెస్ట్ చూపించిన 24 గంటలకు ఎందుకు రిమాండ్ చేయలేదని కోర్ట్ ప్రశ్నించగా... హాస్పిటల్‌లో ఉన్న కారణంగా రిమాండ్ చేయలేదని నిన్న మెమో దాఖలు చేసినట్టు కోర్ట్‌కు ఏసీబీ తెలిపింది. దీంతో జ్యోతికి ఏసీబీ కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది.

# కమిషన్ల కోసమే ప్రాజెక్టులు చేపట్టారు

మొదటిపేజీ తరువాయి..

పాలమూరును ఎండబెట్టి.. కొడంగల్ ను పడావు పెట్టి ఎడారి చేశారంటూ మండిపడ్డారు. అతేగాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లాకు మాజీ సీఎం కేసీఆర్ చేసిందేమీ లేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ హయాంలోనే జల దోపిడీ ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. బుధవారం కోస్గి సభలో ఆయన మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని ప్రకటించారు. ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డిని ప్రకటించిన అనంతరం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఒక్క ప్రాజెక్టుగానీ, పరిశ్రమగానీ రాలేదన్నారు. అలాంటి పార్టీకి వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. జిల్లాలో ఒక్క ఎకరానికి కేసీఆర్ నీళ్లివ్వలేదని.. ప్రజలకు క్షమాపణ చెప్పే ఓట్లడగాలన్నారు. మరికొద్ది రోజుల్లో రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యారంటీ హామీలను అమలు చేయబోతున్నట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో 14 ఎంపీ సీట్లను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకుని ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టి ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలే అని విమర్శించారు. వేల కోట్లు రూపాయలు కాంట్రాక్టర్ల దగ్గర నుంచి కమిషన్లుగా తీసుకున్నారని చెప్పారు. పదేళ్లలో రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. కొడంగల్ లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. వారం రోజుల్లోనే రూ.500కు గ్యాస్ సింలిండర్ అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలు అమలు చేసే దిశగా ముందుకెళ్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత కరెంట్ త్వరలోనే ఇస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లోనే రైతు రుణమాఫీ కూడా చేపడాతామని తెలిపారు. రైతభరోసాను పది రోజుల్లో అర్హులందరికి వేస్తామని చెప్పారు.

గతంలో మహబూబ్ నగర్ కు వలస వచ్చి ఎంపీగా పోటీ చేసిన కేసీఆర్ ఇక్కడి ప్రాంతానికి అన్యాయం చేశారని చెప్పారు. ఉమ్మడి పాలన కంటే రాష్ట్రం వచ్చాకే ఎక్కువ అన్యాయానికి గురయ్యామని అన్నారు. చిన్నా రెడ్డి ప్రారంభించిన తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ దూరారని విమర్శించారు. రోజా పెట్టిన రాగి సంకటి తిని రాయలసీమను రతనాల సీమగా మారుస్తానని హామీ ఇచ్చి వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ను చీ కొట్టిన సిగ్గురాలేదని మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ పాలమూరులో సభ పెట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ హోదా ప్రకటిస్తామని చెప్పి ఎందకు చేయలేదని ప్రశ్నించారు. నలుగురు బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి ఉండి ఈ రాష్ట్రానికి ఏం తెచ్చారని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటే అని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలు అమలు చేస్తున్నామని అన్నారు. ఇంకా కాంగ్రెస్ పార్టీ యుద్ధం ముగియలేదని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు వచ్చేల కార్యకర్తలు పని చేయాలని రేవంత్ రెడ్డి కోరారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న వేళ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి తొలి అభ్యర్థిని ప్రకటించారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్ రెడ్డిని ప్రకటించారు. వంశీచంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే దేశ స్థాయిలో తెలంగాణ గొప్పతనం తెలుస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలతోనే కాంగ్రెస్ యుద్ధం అయిపోలేదని.. పార్లమెంట్ ఎన్నికల్లో 14 సీట్లు గెలిస్తేనే కాంగ్రెస్ యుద్ధం గెలిచినట్లు అవుతుందని చెప్పారు. ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలన్నారు. వంశీ చంద్ రెడ్డి 2014లో అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి 78 ఓట్ల స్వల్ప తేడాతో గెలుపొంది తొలిసారి శాసనసభలో అడుగుపెట్టారు. 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ చేతిలో ఆయన ఓటమి పాలయ్యాడు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. కాగా అప్పట్లో గజ్వేల్, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలకు మహర్దశ పడితే ఇప్పుడు కొడంగల్ నియోజకవర్గానికి రాజ యోగం పట్టనుంది. గత బీఆర్ఎస్ సర్కార్‌లో నాటి సీఎం కేసీఆర్ నియోజకవర్గమైన గజ్వేల్, అప్పట్లో మంత్రిగా పనిచేసిన కేటీఆర్ నియోజకవర్గమైన సిరిసిల్ల నియోజకవర్గాలకు వీఐపీ ట్రీట్‌మెంట్ ఉండేది. ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం కావడంతో ఆయన సొంత నియోజకవర్గం కొడంగల్‌కు మహర్దశ పట్టింది. ఇప్పటికే కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు అయింది. 2009లో తొలిసారి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఈ పథకం సాధనకు రేవంత్ ఎంతో ప్రయత్నించారు. ఆయన పోరాటంతో 2014లోనే ఈ పథకం అమలు చేయాలని అప్పటి ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ జీవో కూడా జారీ చేశారు. రూ.2945.50 కోట్లు ఖర్చయ్యే ఈ పథకానికి పరిపాలన పరమైన అనుమతులు ఇస్తూ తెలంగాణ సర్కార్, ఈ నెల 8న జీవో జారీ చేసింది. వీటి నిర్మాణంతో కొడంగల్, నారాయణపేట్‌తో పాటు సమీప నియోజకవర్గాల్లోని లక్షలాదిమంది ప్రజలకు వైద్య సేవలు చేరువ కానున్నాయి. దౌల్తాబాద్ మండలం నీటూరులో ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ స్కూల్, జూనియర్ కళాశాల భవనాలు, కోస్గిలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల భవనాల నిర్మాణ పనులు సీఎం చేతుల మీదగా శ్రీకారం చుట్టుకుంటాయి. కోస్గిలో నిర్మించే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల భవనం, మద్దూర్‌లో నిర్మించే టీఎస్‌డబ్ల్యూఆర్ ఎస్‌జేసీ, కొడంగల్‌లో నిర్మించనున్న టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జేసీ భవనాల పనులకు శంకుస్థాపనలు ఉంటాయి. అలాగే కొడంగల్ నియోజకవర్గ పరిధిలో హై లెవెల్ బ్రిడ్జిలు, అప్రోచ్ రోడ్ల పనులు, దుద్యాల మండలం హస్నాబాద్‌లో విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. ఇక రూ. 3 కోట్ల వ్యయంతో కోస్గిలో నిర్మించిన పాలిటెక్నిక్ కాలేజి, హాస్టల్ భవనాలను సీఎం ప్రారంభిస్తారు. సీఎం రేవంత్ సంకల్పంతో ఇక కొడంగల్‌కు మహర్దశ పట్టనుంది.



## వందేండ్ల భవిష్యత్‌కు ప్రణాళికలు

మొదటిపేజీ తరువాయి..

అయినట్టు చెప్పారు. రాష్ట్రంలో పెట్టబడులు పెట్టే వారికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమయ్యే సౌకర్యాలను కూడా కల్పిస్తుందని అన్నారు. కొత్త ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. అలాగే ఏ స్థాయిలో ఉన్నవారైనా తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవచ్చని అన్నారు. వారి ఆలోచనలను కూడా అభివృద్ధికి ఉపయోగిస్తామని అన్నారు. బుధవారం హైదరాబాద్ లో నిర్వహించిన సీఐఐ విద్య, నైపుణ్యాభివృద్ధి సమావేశానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. అపారమైన అనుభవం ఉన్న పారిశ్రామిక వేత్తలు తమ అనుభవాన్ని రంగరించి తెలంగాణ అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 2050 నాటికి మాస్టర్ ప్లాన్ ఫర్ తెలంగాణ తయారు చేస్తున్నామని, రాష్ట్రం మొత్తం సింగిల్ యూనిట్ గా ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ ఆలోచన అని చెప్పారు. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్య డ్రైపోర్టులను ఏర్పాటు చేస్తామని, ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయడంతో పాలు అక్కడ అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. విద్య, వైద్యం, రోడ్లు, తాగునీరు ఇలా మౌలిక వసతులన్నీ కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. డిఫరెంట్ ఇన్వెస్టర్లను క్లస్టర్లుగా విడగొట్టనున్నామని సీఎం చెప్పారు. జహీరాబాద్‌లో నిమ్స్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిదని, త్వరలో ఏర్పాటు చేయబోతున్నమని సీఎం చెప్పారు. ఇంజినీరింగ్ చదివిన వాళ్లు కూడా 15 వేలకు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని, స్కిల్ విషయంలో ఎక్కడో గ్యాప్ ఉందని తాను భావిస్తున్నానని, దానిని పూర్తి చేయడానికి ప్రయత్నించాలని కోరారు. తాము ప్రారంభించబోయే స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఇందుకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్టు సీఎం చెప్పారు. ఆర్థిక ప్రగతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా.. లాభదాయకంగా ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరాగాంధీ విధానపరమైన నిర్ణయం తీసుకుని ఐడీపీఎల్‌ను ప్రారంభించినందునే ఫార్మా రంగంలో హైదరాబాద్ మెరుగైన స్థితిలో ఉందన్నారు. పాలకుల నిర్ణయాలు, విధానాలు రాష్ట్ర ఆర్థిక పురోగతికి తోడ్పడతాయని చెప్పారు. అవుటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) గురించి గతంలో మాట్లాడితే అవన్నీ అవసరమా అన్నారని.. ఇప్పుడు అదే హైదరాబాద్, తెలంగాణకు లైఫ్‌లైన్‌గా మారిందన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు. సీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో తొలిసారి ఆయన పర్యటించారు. కోస్గిలో రూ.4,369 కోట్ల విలువైన 20 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అందులో ప్రధానమైనది రూ.2,945 కోట్లతో నిర్మించనున్న నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం. అనంతరం మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. వారితో ముఖాముఖిలో పాల్గొన్నారు. అభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేస్తామని.. ఐకేపీ, మహిళా సంఘాల ద్వారా పంటల కొనుగోళ్లు చేపడతామని సీఎం తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు పునరుద్ధరిస్తామని చెప్పారు. ఐకేపీ, మహిళా సంఘాల ద్వారా పంటల కొనుగోళ్లు చేస్తామని తెలిపారు. అనంతరం మెడికల్, నర్సింగ్, డిగ్రీ, ఇంటర్ కాలేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, స్పీకర్ ప్రసాద్ కుమార్ అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీఎస్ శాంతి కుమారి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## కృష్ణా, తుంగభద్ర నదులే పాలమూరు జిల్లాకు జీవనాధారం

మొదటిపేజీ తరువాయి..

అందించవచ్చు. కానీ ఆ రెండు కెనాల్స్ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. కొత్తగా రూ.2,900 కోట్లతో ఆ రెండు నియోజకవర్గాల కోసం కొత్త ప్రాజెక్ట్‌కు ప్లాన్ చేసింది. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేస్తున్నారు. కానీ ప్రతిపాదిత నిధుల్లో కేవలం అరవై డెబ్బై శాతం ఖర్చు పెడితే ఓపెన్ కెనాల్‌తో నీరు ఇవ్వొచ్చు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టుతో నీరు ఇవ్వొద్దనే భేషజంతోనే సీఎం రేవంత్ మళ్లీ కొత్త ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టారు అని నిరంజన్ రెడ్డి తెలిపారు. పాలమూరు, రంగారెడ్డి పనులు పూర్తి చేసి నీరిస్తేనే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందన్నారు నిరంజన్ రెడ్డి. జూరాలపై కొత్త ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల ప్రజలపై భారం పడుతుంది. భేషజాలకు వెళ్లకుండా కెనాల్స్ పూర్తి చేస్తే తక్కువ ఖర్చుతో నీరు ఇవ్వొచ్చు. శ్రీశైలంకు వచ్చే నీటిని ఆపేసేలా కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర నదిపై బ్యారేజ్ నిర్మాణం తలపెడుతోంది. ముందు దాన్ని అడ్డుకోవడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. కర్ణాటకలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే మాట్లాడి దాన్ని అడ్డుకోవాలి అని నిరంజన్ రెడ్డి సూచించారు. జాతీయ పార్టీల పొత్తుల కోసం అర్రులు చాచటం లేదు. జాతీయ పార్టీలే ప్రాంతీయ పార్టీలతో పొత్తులు కోసం ప్రయత్నిస్తున్నాయి. పార్టీల పొత్తులు అనేవి అయా పార్టీల అధినేతలు నిర్ణయిస్తారన్నారు అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

## రైల్వేస్టేషన్ల ఆధునీకరణ

### 40వేల కోట్లతో అభివృద్ధి పనులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి21: ఇకముందు రైల్వే స్టేషన్లు సుందరంగా మారనున్నాయి. ఈ మేరకు నిధులు కేటాయించడంతో పనులు జరగనున్నాయి. దేశంలో రైల్వే వ్యవస్థను ఆధునీకీకరించడానికి నడుం బిగించిన మోదీ సర్కార్ అందుకు తగినట్లుగా చకచకా ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే వందే భారత్, అమృత్ రైళ్లతో దేశీయ రైల్వే రంగంలో పెను మార్పులు తీసుకొచ్చిన సర్కార్ ఇప్పుడు ఆయా రైల్వే స్టేషన్లను ఆధునికీకరించే



పనులను వేగవంతం చేయబోతోంది. రూ.40 వేల కోట్లతో రూఫ్‌టాప్ ఎ÷-లాజాలు, సిటీ సెంటర్‌లను అభివృద్ధి చేయడం ద్వారా రైల్వే స్టేషన్‌లలో సౌకర్యాలను మెరుగుపరచడానికి 550 అమృత్ భారత్ స్టేషన్‌లకు ప్రధాని మోదీ ఫిబ్రవరి 26న శంకుస్థాపన చేయనున్నారు . ఇందులో దాదాపు 2 వేల స్టేషన్లలో 1,500 ఓవర్‌బ్రిడ్జిలు, అండర్‌బ్రిడ్జిలకు ప్రధాని శంకుస్థాపన చేస్తారని అధికారులు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా '2047 - విక్షిత్ భారత్ కి రైల్వే' థీమ్‌పై దేశవ్యాప్తంగా 4 వేల పాఠశాలల్లో ప్రసంగం, వ్యాసం, కవితల పోటీలు నిర్వహిస్తారు. ఇందులో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. దాదాపు నాలుగు లక్షల మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారని.. డివిజనల్ రైల్వే మేనేజర్లు, సీనియర్ రైల్వే అధికారులు 50 వేల మంది విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తారన్నారు. భారత్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం బీజేపీ సర్కార్ అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని ప్రారంభించారు. స్టేషన్ యాక్సెస్, సర్క్యులేటింగ్ ఏరియాలు, వెయిటింగ్ హాళ్లు, టాయిలెట్లు, లిఫ్ట్/ఎస్కలేటర్లు, పరిశుభ్రత, ఉచిత వైఫై÷ తదితర సౌకర్యాలను మెరుగుపరచడానికి మాస్టర్ ఎ÷-లాన్లు రూపొందించడం, వాటిని అమలు చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. జోనల్ రైల్వేలు, ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఇప్పటివరకు 1,318 స్టేషన్లను ఎంపిక చేశారు.

# కొడంగల్ నియోజకవర్గంలో 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు: సీఎం రేవంత్ రెడ్డి

## – కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకాన్ని రూ. 2945.5 కోట్ల నిధులు మంజూరు








**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి21:**కృష్ణా జలాలతో నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గంలో 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనలు మంజూరు చేసి శంఖుస్థాపన చేసుకోవడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం నారాయణపేట జిల్లా కొస్గి మండలంలో దాదాపు 5 వేల కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసిన అనంతరం భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టిన తనకు కొడంగల్ నియోజకవర్గం నుండి మూడు పర్యాయాలు శాసన సభ్యులుగా గెలిపించి నందుకు ఈ రోజు మీ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వచ్చానని చెప్పారు.2014 లో కొడంగల్, నారాయణపేట ప్రాంతానికి 1.7 లక్షల ఎకరాలకు సాగు నీరు సరఫరా అయ్యే విధంగా మంజూరు చేయించానని కానీ గత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఎడారిగా మార్చిందన్నారు.పాలమూరు నుండి కే. చంద్రశేఖర రావును పార్లమెంట్ సభ్యులు గా ఆశీర్వదించి పంపిస్తే ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు ఉండి కూడా పాలమూరుకు ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. తాను ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టాక ఇచ్చిన మాట ప్రకారం కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకాన్ని రూ.2945.5 కోట్ల నిధులు మంజూరు చేసి ఈరోజు శంఖుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు.అంతేకాకుండా నారాయణపేట జిల్లా, కొడంగల్ నియోజకవర్గంలో అన్ని రకాల కళాశాలల ఏర్పాటు చేసేందుకు మంజూరు ఉత్తర్వులు జారీ చేస్తూ నేడు శంఖుస్థాపనలు చేసుకోవడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో మరి అయిదు వేల కోట్లు మంజూరు చేసి నారాయణపేట, కొడంగల్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సభలో పాల్గొన్న రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఒక ప్రాంతానికి ఒకేసారి దాదాపు 5 వేల కోట్ల రూపాయలతో ఇంత భారీగా అభివృద్ధి పనులు మంజూరు చేసుకోవడం చరిత్రలో తొలిసారి అని పేర్కొన్నారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ముందుగా లక్ష ఎకరాలకు సాగు నీరు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని కానీ ప్రస్తుతం దీనిని మరో 30 వేల ఎకరాలకు ఆతుకట్టును పెంచుతూ 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు, తాగు నీరు ఇచ్చేవిదంగా ప్రతిపాదనలకు మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. ఒక్కో మండలం వారీగా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందబోతుందో గణాంకాలతో సహా వివరించారు.ఈ ప్రాంతంలో విద్యను అభివృద్ధి చేయడానికి, అన్ని రకాలైన కళాశాలలు ఏర్పాటు చేసే విధంగా మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు.రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట, కొడంగల్ ప్రాంతంలోని అన్ని రోడ్లను అభివృద్ధి చేసుకునే విధంగా నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనరసింహ, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని కాంగ్రెస్ శాసన సభ్యులు, న్యూ ఢిల్లీ ప్రత్యేక ప్రనిధి మల్లు రవి, సి.డబ్ల్యు.సి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మ ఒడే బిడ్డకు తొలిబడి: మాతృభాషను ప్రేమించినట్లయితే అమ్మను ప్రేమించినట్లే



**మెట్‌పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 21 ( ప్రజాజ్యోతి) :** అమ్మ ఒడే శిశువుకు తొలిబడియని,అమ్మ మాటే మాతృభాషయని,అమ్మను ప్రేమించినట్లే మాతృభాషను కాపాడుకోవాలని- ప్రముఖ సంస్కృతాంధ్ర పద్యకవి, మల్లినాథసూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, కవియాత్ర జాతీయ ప్రధాన కార్యదర్శి, వ్యాఖ్యాత బి. వెంకట్ పేర్కొన్నారు.మల్లినాథసూరి కళాపీఠం, కవియాత్ర, నిర్మలభారతి, తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యములో పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయము, జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.మాతృభాషద్వారా అన్ని భాషలు సులభమవుతాయని అన్నారు.గ్రామాల్లో సైతం పిల్లలు మమ్మీ అంటున్నారని, ఈజిప్టులో చనిపోయి-ఎనవారిని ముమ్మీలుగా మార్చారని,మమ్మీ సంస్కృతిని విడనాడాలని అన్నారు.డాడీ అనే పదము కూడా డెడ్ లాంటిదేనని అన్నారు.నాన్న అన్న ఒక్క పదములో అమృతము దాగి ఉంటుందని అన్నారు.ప్రతి ఒక్కరూ మాతృదేశాన్ని గౌరవించాలని అన్నారు.తేనెలొలుకు తియ్యనైన తెలుగుభాషలో అందరూ మాట్లాడాలని ప్రిన్సిపాల్ కే విద్యాసాగర్ అన్నారు. తెలుగుభాషా పండితులు- నిర్మల, మధునయ్య లులి మాట్లాడుతూ -మమతలను పండించునదే మాతృభాషయని అన్నారు.కలకండవలె మాతృభాషను ఆస్వాదించాలని, ఎవరు మరువద్దని అన్నారు.

**తెలుగు,సంస్కృతం భాషలపై పోటీలు- బహుమతుల ప్రదానము**

'మాతృభాషమాధుర్యమ్,'సంస్కతసుధావైభవమ్' – అను అంశములపై పద్యపఠనం,వక్తృత్వం,వ్యాసరచన, గేయాలు , తెలుగు క్విజ్,మొదలగువాటిపై పోటీలను నిర్వహించి,ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.హిందీభాషా పండితులు కిషోర్, మహిపాల్,కృష్ణబాబు,సుధాకర్, రెడ్డి,ప్రశాంతి,సరిత, రాజ్యలక్ష్మి, హరిప్రసాద్, ప్రశాంత్ రాజశేఖర్, గణేశ్,మహేశ్ ,నాగరాజు,నీరజ, షణ్ముఖీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కరణ్ కోట్‌లో పారిశుద్ధ్య వ్యవస్థపై ప్రత్యేక చర్యలు

– ప్రజాజ్యోతి కథనానికి స్పందన



**తాండూర్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో పరిశుద్య వ్యవస్థ పై స్థానిక అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. మంగళవారం రోజు ప్రజా జ్యోతి దినపత్రికలో పడకేసిన పారిశుధ్యం కథనానికి అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పట్వారి ఆనంద్ రావ్ మాట్లాడుతూ మేజర్ గ్రామపంచాయతీ కావడంతో పారిశుధ్య వ్యవస్థపై నిరంతరయంగా కార్మికులు పనిచేసేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రత్యేక అధికారుల పాలన అనంతరం స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శిలకు జాయింట్ చెక్ పవర్ ఖాతాల బదిలీ కావడంతో పాటు ప్రభుత్వం కార్మికులకు అందించే వేతనాలు చెల్లింపులలో జాప్యం జరగడంతో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. పత్రిఅధికారులు ప్రధాన మురుగు కలవలో చెత్త తొలగించడంతో గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# పరిగిలో బిజెపి విజయ సంకల్ప యాత్ర





**పరిగి, ఫిబ్రవరి 21: (ప్రజా జ్యోతి)** మరోసారి ప్రధానిగా నరేంద్ర మోడీని గెలిపిద్దాం అనే లక్ష్యంతో తెలంగాణ బిజెపి విజయ సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం పరిగి నియోజకవర్గంలో రాజరాజేశ్వరి బస్సు యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, డాక్టర్ కే లక్ష్మణ్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డితో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పరిగి నియోజకవర్గం ఇంచార్జ్ మారుతి కిరణ్ బూనేటి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి కలసి పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితంలో అంకిత భావంతో పని చేసినప్పుడే సంతృప్తినిస్తుంది

– జిల్లా ఆదనపు కలెక్టర్ లింగ్యానాయక్

– బదిలీపై వెళ్తున్న పౌరసంబంధాల అధికారి ఆరిఫుద్దీన్‌కు ఘనంగా సన్మానం






**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పని చేసినప్పుడే విద్ధి నిర్వహణలో సంతృప్తి కలిగిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గద్వాల్ జిల్లాకు బదిలీపై వెళ్లిన జిల్లా పౌర సంబంధాల అధికారి మమ్మద్ ఆరిఫుద్దీన్ కు పాత్రికేయులు, సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. వీడుకోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ మాట్లాడుతూ.. జిల్లాలో అధికారులు, పాత్రికేయులతో సమన్వయం పరుచుకొని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో డిపిఆర్ఓ ఆరిఫుద్దీన్ కృషి అభినందనీయమని అన్నారు. డిపిఆర్ఓ సౌమ్యుడిగా ఉంటూ అందరిని కలుపుకొని పనిచేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పాత్రికేయులను సమన్వయపరచుకొని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తన విధులను నిర్వహించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్ కృష్ణ, సహాయ పౌర సంబంధాల అధికారి ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, సతీష్ కుమార్, నాగలక్ష్మి , దస్తమ్మ, జిల్లాలోని పాత్రికేయులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవ అవగాహనా కార్యక్రమం




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోగల జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల, కొండాపూర్ లో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య పి.వారిజారాణి (తెలుగు శాఖ, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం) విచ్చేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె అనంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ఆచార్య పి.వారిజారాణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నీతి,నిజాయితీ,మంచి నడవడిక నేర్పేది మాతృభాష. తల్లి భాషలేనిదే మానవజాతికి వికాసం లేదు. అన్య భాషలు ఎన్ని నేర్చుకున్నప్పటికి మాతృభాషలో ప్రావీణ్యుడు కాలేనివాడు విజ్ఞాన సముపార్జన చేయలేడు. అలాంటి తల్లి భాష నేడు తల్లడిల్లుతుంది. ప్రపంచ వ్యాప్తంగా వేలకొలది మాతృభాషలు కనుమరుగయ్యే స్థితిలో ఉన్నాయంటూ యునెస్కో హెచ్చరిస్తుంది. ఆంగ్ల భాష అనే రోడ్ రోలర్ క్రింద పడి ఇప్పటికే మాతృభాషలెన్నో నలిగి కనుమరుగై పోయాయని యునెస్కో సర్వే తేల్చింది. మాతృభాషలను పరిరక్షించుకోవడానికి యునెస్కో వారు 1999 ఫిబ్రవరి 21ని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం 'బహుభాషా విద్య అనేది తరతరాల అభ్యాసానికి మూలస్తంభం'. ప్రపంచ వ్యాప్తంగా వేల స్థానిక భాషలు ఉన్నా, కొన్ని వందల భాషలకే విద్యా వ్యవస్థలో చోటు దక్కింది. ఈ రోజునే మాతృభాషా దినోత్సవంగా ఎన్నుకోవడానికి ప్రధాన కారణం, బంగ్లాదేశ్ లో తమ మాతృభాష అయిన బెంగాలీకి గుర్తింపు ఇవ్వాలని ఉద్యమించిన మాతృభాషాభిమానుల్లో నలుగురు బలి అవ్వడం జరిగింది. వారి జ్ఞాపకార్థం యునెస్కో వారు ఫిబ్రవరి 21ని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుంది. మొదట నేర్చుకొనే మాతృభాషను ఇష్టపూర్వకంగా పటిష్టంగా నేర్చుకుంటే దాని ద్వారా ఇతర భాషలను కూడా అంత గట్టిగా నేర్చుకోగలరని మెఖంజీ వాకర్, సాదియా శీలన్, కీసర్ ఎట్ ఆల్ లాంటి భాషా పరిశోధకులు ఎనాడో చెప్పారు అని అన్నారు. జీవితంలో పైకి ఎదగాలంటే ఇతర భాషలు నేర్చుకోక తప్పదు. ఇతర భాషలను నేర్చుకోవడంలో ఎలాంటి తప్పు లేదు. కాని వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూడటంతో పాటు మన మాతృభాషను పరిరక్షించుకోవాలి అని అన్నారు. ఇటీవల కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో మాతృభాషను తప్పనిసరిగా ఒక సబ్జెక్టుగా అభ్యసించే విధంగా చట్టం రూపొందించబడింది. అభివృద్ధి చెందిన దేశాలైన చైనా, జపాన్, కొరియా, జర్మనీ మొదలైన దేశాలు తమ మాతృభాషలోనే విద్యా బోధన కానీ, శాస్త్ర, సాంకేతిక మరియు అన్ని రంగాలలో మాతృభాషనే అనుసరిస్తున్నారు. మనలోని భావాలను ఎదుటివారికి అర్థమయ్యేలా వివరించడానికి సులభంగా ఉంటుంది. భాష సాహిత్య వారసత్వ సంపదకు ఎంతో దోహదం చేస్తుంది. కాబట్టి భాష నశించితే మన సంస్కృతి సాంప్రదాయాలతో పాటు మన ఉనికిని కూడా కోల్పోతాం. కావున మన మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిమీదా ఉందిలి "లిని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు శ్రీమతి కె.నాగలక్ష్మి, పుష్పలీల, %ూ%. స్వాతి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీమతి వాణి సాంబశివరావు, పాలం శ్రీను, జనార్ధన్, శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి ప్రమాదాలను నివారించాలి

– సీపీఎం పార్టీ డిమాండ్

– డిప్యూటీ కమీషనర్ సిహెచ్ కృష్ణయ్యకు కార్యదర్శి ఐలాపురం వినతి




**బాలానగర్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సి. హెచ్. కృష్ణయ్య కు సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుదవారం కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐలాపురం మాట్లాడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగ పరిచి బాలానగర్ శోభన సెంటర్లో నిర్మించాల్సిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఫిరోజ్ గూడ లో ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఫిరోజ్ గూడ లో ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిరూపయోగకారంగా ఉందన్నారు. శోభన బస్ స్టాప్ లో రోజుకు ఒక్కరు రోడ్డు క్రాస్ చేసే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటి వరకు అధికారికంగా 6 మంది చనిపోయారని, అనేక మంది రోడ్లు ప్రమాదాలబారిన పడుతున్నారని తెలిపారు. ఫతేనగర్, గౌతమ్ నగర్, శోభన కాలనీ నుండి రాజుకాలనీ ప్రభుత్వ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు రోడ్డు దాటే సమయంలో ప్రమాదం పొంచిఉందని, ఓ పక్కన రోడ్డు కు ఇరువైపులా వైపుల వైన్ షాపులు, కల్లు కాంపౌండ్ ఉంటడం తో ప్రమాదాలు మరీ ఎక్కువగా జరుగుతున్నాయని, ఈవిషయమై జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే స్పందించి ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేసి ప్రజలకు, విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని వినతి పత్రంలో కోరారు. లేనిపక్షంలో జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయాన్ని, ప్రజా ప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తామని రాజశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పి. శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసు శాఖకు వన్నె తేవాలి

- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఐపీఎస్
- సైబరాబాద్‌లో ఎస్‌సిటిపిసి బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రారంభం
- శిక్షణలో ఎస్‌సిటిపిసిలు సంస్థాగత విలువలను పాటించాలి
- వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని పరేడ్ గ్రౌండ్లో బుధవారం (21.02.2024) సివిల్ ఎస్ సి టి పి సి (స్టైపండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్/ క్యారెట్ ట్రైనింగ్ పోలీస్ల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు ముఖ్య అతిథిగా సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., విచ్చేసి ప్రసంగించారు. సివిల్ ఎస్ సి టి పి సి లు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడానికి ప్రయత్నించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., అన్నారు. 2024వ బ్యాచ్ కు చెందిన సిద్ధిపేట, మెదక్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం 4 యూనిట్ లకు చెందిన 196 మంది సివిల్ ఎస్ సి టి పి సీ ఈ నెల 21వ తేదీన సైబరాబాద్ లోని కమాండ్ ట్రైనింగ్ సెంటర్ లో రిపోర్ట్ చేశారు. వీరిలో సిద్ధిపేట యూనిట్ కు చెందిన 59 మంది, మెదక్ యూనిట్ కు చెందిన 56 మంది, ఖమ్మం యూనిట్ కు చెందిన 54 మంది, భద్రాద్రి కొత్తగూడెం యూనిట్ కు చెందిన 27 మంది ఉన్నారు. వీరందరికీ సైబరాబాద్ సీటీసీ లో 9 నెలల ట్రైనింగ్ ఉంటుంది. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. ఎస్ సి టి పి సి స్టైపండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్ బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ను ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. పోలీస్ నోటిఫికేషన్ వెలువడిన అనంతరం పోలీస్ ఉద్యోగ ఉత్తీర్ణత సాధించడం కోసం కొన్ని లక్షల మంది నిరుద్యోగులు అహోరాత్రులు కష్టపడి చదివి ఈవెంట్స్ ప్రాక్టీస్ చేస్తారన్నారు. అందులో కొందరికే ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తుందన్నారు. మీరూ అందులో ఉన్నారన్నారు. తెలంగాణ పోలీసులకు బెస్ట్ పోలీస్ గా దేశం లోనే సముచిత స్థానం ఉందన్నారు. ప్రస్తుతం ట్రైనింగ్ లో ఉన్న ఎస్ సి టి పి సి లు ఖ్యాతిని ఉన్నతంగా నిలబెట్టాలన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవడానికి ట్రైనింగ్ సమయం చక్కని అవకాశం అన్నారు. స్వీయ క్రమశిక్షణను పాటించాలి. నూతనంగా సెలెక్ట్ అయిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు శాఖ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. పోలీస్ వృత్తి ఉన్నతమైనదన్నారు. నిరంతరం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ట్రైనింగ్ సమయంలో ఇండోర్, అవుట్ డోర్ ట్రైనింగ్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవుట్ డోర్ ట్రైనింగ్ లో భాగంగా యోగా, మెడిటేషన్, స్పోర్ట్స్, డ్రిల్, ట్యాక్టికల్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, జీపీఎస్, వెపన్ ట్రైనింగ్ తదితర యాక్టివిటీస్ ఉంటాయన్నారు. ఇండోర్ ట్రైనింగ్ లో భాగంగా చట్టాలపై అవగాహన, లా అండ్ ఆర్డర్, సెక్యూరిటీ, పిటిషన్లు రాయడం, క్రైమ్ నంబర్లు, సెక్షన్ లు, పోలీస్ అడ్మినిస్ట్రేషన్, జెండర్ సెన్సిటైజేషన్, వ్యక్తిత్వ వికాసం, కంప్యూటర్ ట్రైనింగ్ తదితర అంశాలపై తర్ఫీదునిస్తారన్నారు. ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసి యూనిట్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. సమర్థత, వృత్తి నైపుణ్యం, నీతి నిజాయితీ తో విధులు నిర్వర్తించాలన్నారు. అనంతరం సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయెల్ డేవీస్, ఐపీభఎస్., మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగాన్ని సాధించిన అభ్యర్థులందరిని అభినందించారు. ఈ 9 నెలల ట్రైనింగ్ పైనే మిగతా సర్వీస్ మొత్తం ఆధారపడి ఉంటుందన్నారు. ట్రైనింగ్ రూల్స్ అండ్ రేగులేషన్స్ అన్నీపాటించాలన్నారు. సోషల్ మీడియా పట్ల జాగ్రత వహించాలన్నారు. కానిస్టేబుళ్లు క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై పని చేస్తారని, పోలీస్ డెపార్ట్ మెంట్ లో వారి పాత్ర కీలకమన్నారు. సీటీసీ లో ఇప్పటివరకు వివిధ స్థాయిల్లో ఉన్న అధికారులకు ట్రైనింగ్ ఇచ్చారన్నారు. ట్రైనింగ్ లో కొత్త విషయాలను నేర్చుకునే ప్రయత్నం చేయాలన్నారు. ట్రైనింగ్ లో ఏవైనా ఇబ్బందులు ఉంటే ట్రైనీ అభ్యర్థుల కోసం గ్రీవీయెన్స్ కూడా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం డీసీపీ సిటిసి ప్రిన్సిపల్ ఎల్ సి నాయక్ మాట్లాడుతూ.. 2008 లో సైబరాబాద్ లో సిటిసి ని ఏర్పాటు చేశారన్నారు. నాటి నుంచి విజయవంతంగా 5 బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ లు పూర్తి చేశామన్నారు. ట్రైనీ కానిస్టేబుళ్లు విజయవంతంగా ట్రైనింగ్ పూర్తి చేసి సైబరాబాద్ సీటీసీ కి మంచి పేరు తీసుకురావాలన్నారు. ట్రైనింగ్ లో సమయాన్ని వృథా చేయకుండా వివిధ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం సీటీసీ ఏడీసీపీ వైస్ ప్రిన్సిపల్ రామచంద్రుడు మాట్లాడుతూ ట్రైనింగ్ ని క్రమశిక్షణ తో పూర్తి చేసి తెలంగాణ పోలీస్ వ్యవస్థకు వన్నె తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయెల్ డేవీస్, ఐపీఎస్., సిటిసి డీసీపీ ప్రిన్సిపల్ ఎల్ సి నాయక్, సిటిసి వైస్ ప్రిన్సిపల్ ఏడీసీపీ రామచంద్రుడు, ఏడీసీపీ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ షమీర్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏసీపీ ఇంద్రవర్ధన్, సిటిసి ఏసీపీ గంగరాం, సిటిసి ఇన్ స్పెక్టర్లు భాస్కర్, బాలరాజు, ఆర్ఐ లు, ఎస్ఐలు, సీటీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణ యంత్ర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి ఇజ్జత్ నగర్ లో ఆంజనేయ స్వామి దేవాలయంలో రాధాకృష్ణుల యంత్ర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ శేరిలింగంపల్లి కొత్తగూడ ఇజ్జత్ నగర్ ఖానామేట్ ఎర్రగుంట్ల వైశాలి ప్రభాకర్ యాదవ్ వారి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఆ సీతారాములకు చేతులను జోడించి మొక్కుతూ వారి యొక్క కరుణకటాక్షాలు దేశ ప్రజల మీద అందరి మీద ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో కలిసిమెలిసి ఆనందంగా జీవించాలని స్వామివారిని వేడుకున్నారు. శ్రీరామచంద్రుడు మనందరికీ ఆదర్శం అని అన్నారు. పూజా కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్రం యువజన విభాగం అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- వేతనాలు ఇవ్వకపోతే వచ్చే వారం నుంచి విధులు బహిష్కరిస్తాం
- సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలల నుంచి వేతనాలు పెండింగ్లో ఉన్నాయని గ్రామపంచాయతీ కార్మికులు సమయానికి జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత మూడు నెలల నుంచి కార్మికులకు జీతాలు లేకుంటే వారి కుటుంబ పోషణ నిత్యవసర ఖర్చులు పిల్లల స్కూల్ ఫీజులు కుటుంబ నిర్వహణ ఎలా జరుగుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని లేకుంటే వచ్చే వారం నుంచి విధులు బహిష్కరిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత పాలకులు కార్మికులకు సమయానికి వేతనాలు ఇవ్వకపోవడం వల్లే టిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా టిఆర్ఎస్ ప్రభుత్వ బాటలో నడవడం సరికాదన్నారు. కాబట్టి గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు విడుదల చేయాలని లేని పక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని అన్ని ఎంపీడీవో కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని గ్రామపంచాయతీ కార్మికులకు కనీసం గుర్తింపు కార్డులు సబ్బులు నూనెలు ఇవ్వలేని పరిస్థితిలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఉన్నారని కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వని పంచాయతీ కార్యదర్శులపై మండల ఎంపీఓలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# మాజీ ఎమ్మెల్యే సుధీర్ కుమార్ 64వ జయంతి కార్యక్రమం



**ఎల్ బి నగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 21 :** ఎల్బీ నగర్ నియోజకవర్గం పీ అండ్ టి కాలనీ చౌరస్తాలో గల మాజీ ఎమ్మెల్యే సుధీర్ కుమార్ విగ్రహం వద్ద ఆనంతుల నవీన్ పటేల్ ఆధ్వర్యంలో 64వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టానికనాయకులు పాల్గొన్నారు. సుధీర్ కుమార్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. ఆనంతుల నవీన్ పటేల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అప్తుడు వారి అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే పుంజాల సుధీర్ కుమార్ చిరస్మరనీయుడు అని అన్నారు. సుధీర్ కుమార్ అమర్ ఆహే అనే నినాదాలతో ఒరేతించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పుటం పురుషోత్తం రావు, కోట్ల శ్రీనివాస్ పటేల్, బద్దుల వెంకటేష్ యాదవ్, బిచినే పల్లి వెంకటేశ్వర రావు, లక్ష్మణ్,పులి పాటి త్రివేది పటేల్, తోట రాజు పటేల్, అరె క్రాంతి పటేల్, చక్రం నాగరాజు పటేల్, మాలి కరుణాకర్ పటేల్, ఏడ్ల శివ పటేల్,ఎక్క రమేష్ పటేల్,మామిడి అశోక్ పటేల్, పుటం విజయందర్ పటేల్, చిరంజీవి వెంకటేశ్వర్లు పటేల్, బండారి శ్రీనివాస్ పటేల్, మేకల అంజయ్య పటేల్ అంబటి శ్రీ లక్ష్మి పటేల్ కాసాని వేణు గౌడ్ మూలా విగ్నేష్ పటేల్ ఆకుల ప్రవీణ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

- రాజకీయాలకతీతంగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలి
- త్వరలోనే కాంగ్రెస్ పార్టీ హామీలన్నింటిని నెరవేరుస్తాం
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే







**కొత్తూరు ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)** అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రాజకీయాలకతీతంగా పనిచేసే నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేద్దామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ..గ్రామాల్లో ఉండే సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని అన్నారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు గ్రామాల్లోని మిషన్ భగీరథ, విద్యుత్, రోడ్లు తదితర సమస్యలను లేవనెత్తారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్నది వేసవి కాలం అని దాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటిని అందించడానికి కృషి చేయాలన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ మండలం కి మిషన్ భగీరథ పై తాను అధికారులతో సంప్రదించి పనులు పూర్తి చేయించామని చెప్పారు .రెండు మూడు రోజులుగా మున్సిపాలిటీలో మిషన్ భగీరథ నీరు వస్తుందని అన్నారు. పది రోజుల్లో కొత్తూరు మండలంలోని అన్ని గ్రామాలకు నీటి సమస్య తీరనుందని చెప్పారు. అలాగే గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. ఏవైనా స్తంభాలు పాతబడిపోతే వాటి స్థానంలో కొత్త స్తంభాలు, వైర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన ప్రజాప్రతినిధులకు సూచించారు.

**కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

కొత్తూరు ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన పథకాలన్నింటిని ప్రజలకు అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. మొత్తం 53 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,వైస్ చైర్మన్ డోలి రవీందర్,ఎమ్మార్వో రవీందర్ రెడ్డి,ఎంపీడీవో అరుంధతి, ఎంపీటీసీలు ఎద్రవెల్లి ప్రసన్న నాగరాజు చారి,రవీందర్ రెడ్డి,రాజేందర్ గౌడ్,కోఆప్షన్ సభ్యుడు విజయ్ పాల్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,మాజీ సర్పంచులు అంబటి ప్రభాకర్, జండగూడెం సుదర్శన్ గౌడ్, రవి నాయక్,రాందాస్ నాయక్,గోవర్ధన్ గౌడ్,మామిడి సిద్దార్థ రెడ్డి, మల్లేష్,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,సురేష్ గౌడ్,రాజు గౌడ్,రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్
# కమిటీ సభ్యుడిగా ఎన్నికకై రవీందర్ రెడ్డి దాఖలు

- ప్రతిపాదించిన ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్ గౌడ్




**బాలానగర్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత మొట్టమొదటిసారిగా జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం బుధవారం వాడి వేడిగా జరిగింది. ఎట్టకేలకు జీహెచ్ఎంసీ కొత్త కౌన్సిల్ తో పాలకమండలిని త్వరలో కొలువుతీరానుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా బీఆర్ఎస్ పార్టీ బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి జీహెచ్ఎంసీ రిటర్నింగ్ అధికారికి నియామక పత్రాలను దాఖలు చేశారు. ఈ విషయాన్ని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రతిపాదించి బలపరిచారు.

### తహసిల్దార్ రాజశేఖర్ రెడ్డిని సన్మానించిన
# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్నగళ్ళ అశోక్



**నందిగామ, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** నందిగామ మండల కేంద్రంలో మండల తహసిల్దార్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రెడ్డిని నందిగామ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్నగళ్ళ అశోక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.

# రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలి

- జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి
- చేవెళ్లలో ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి






**చేవెళ్ల ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):** రైతులకు సరిపడా ఎరువులను డీలర్లు మైంటైన్ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో సాయినాథ్ సీడ్స్ ఫర్టిలైజర్ శ్రీరామ ట్రేడర్స్ గణేష్ ఫర్టిలైజర్స్ ఎంకెపల్లి ఎక్స్ రోడ్లో రాఘవేంద్ర ఫర్టిలైజర్ వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. షాపులోని ఎరువులు, స్టాక్ రిజిస్టర్లు, ఈ పాస్ యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. డీలర్లు రైతులకు సరిపడా ఎరువుల నిల్వలను మెయింటైన్ చేయాలని కృత్రిమ కొరత సృష్టించవద్దన్నారు. ఈ పాస్ యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తులసి మరియు విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# కొత్తూరు మున్సిపాలిటీని అన్ని హంగులతో తీర్చిదిద్దుతాం

- బడ్జెట్ సమావేశంలోఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్








**కొత్తూరు ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీని అన్ని హంగులతో తీర్చిదిద్దుతామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. కొత్తూరు మున్సిపాలిటీ సమావేశం మందిరంలో బుధవారం బడ్జెట్ సమావేశం నిర్వహించగా మున్సిపల్ కమిషనర్ బాలాజీ బడ్జెట్ ను ప్రవేశపెట్టగా మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య యాదవ్, కౌన్సిలర్లు ఆమోదించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కొత్తూరు మున్సిపాలిటీ ని రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. 2024-25 కు గాను కొత్తూరు మున్సిపాలిటీకి ఆదాయం 62 కోట్ల16 లక్షల 70 వేలు రాగ వ్యయం 62 కోట్ల7లక్షల 97 వేలు మిగులు బడ్జెట్ 8 లక్షల73 వేలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు రైల్వేగేటు నుంచి కుమ్మరి గూడా గ్రామానికి వెళ్లే దారి తోపాటు కొత్తూరు నుంచి పోలీసు స్టేషన్ మీదుగా వినాయక స్టీల్ పరిశ్రమ వెళ్లే దారి వరకు పనులు త్వరలో పూర్తి చేస్తానని ఆయన అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్,కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్,మాదారం నరసింహ గౌడ్,వీరమోని హేమ ముదిరాజ్,చింతకింది చెంద్ర కళ,సోమ్లా నాయక్,జండగూడెం అనిత, పీర్లగూడెం మాధవి,కమ్మరి జయమ్మ, బ్యాగరి ప్రసన్న లత తోపాటు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ జననేంద్రియ వ్యాధులపై అవగాహన అవసరం

- అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి ఎండోమెట్రియోసిస్ పై అవగాహన





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి):** స్త్రీ జననేంద్రియ వ్యాధులపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి తెలిపారు. ఎండోమెట్రియోసిస్ అవేర్‌నెస్ నెలలో భాగంగా డాక్టర్ రూమ్ సిన్హాతో కలిసి పెయిర్ అకాడమీ అపోలో హాస్పిటల్స్ జూబ్లీహిల్స్ ఓపెన్ ఎయిర్ యాంఫీ థియేటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండోమెట్రియోసిస్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలియన్ల మంది మహిళలను ప్రభావితం చేసే ఒక ఆరోగ్య పరిస్థితి అన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ విషయంలో సహాయపడేందుకు ఎండోమార్చ్, ఎండోమెట్రియోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా, పెయిర్ తో భాగస్వామ్యం కలిగి ఉన్నందుకు సంతోషిస్తున్నామని తెలిపారు. మహిళలు ఆరోగ్య సమస్యలపై ఓపెన్ గా మాట్లాడేందుకు ఇవి ఎంతగానో ప్రోత్సహిస్తాయని చెప్పారు. ఎండోమెట్రియోసిస్ అనేది ఒక సాధారణ, దీర్ఘకాలిక, స్త్రీ జననేంద్రియ స్థితి అన్నారు. ఎండోమెట్రియోసిస్ తో ప్రపంచంలో 247 మిలియన్లు, భారతదేశంలో 42 మిలియన్ల మంది ప్రభావితం అవుతున్నారని తెలిపారు. ఇది గర్భాశయం లైనింగ్ లాంటి కణజాలం గర్భాశయం వెలుపల పెరిగే పరిస్థితి అన్నారు. ఎండోమెట్రియోసిస్ ఉన్న స్త్రీలు దీర్ఘకాలిక కటి నొప్పి, అలసట, నిరాశ, వంధ్యత్వానికి గురవుతారన్నారు. రోగ నిర్ధారణ 6 నుంచి 10 ఏళ్లు ఆలస్యం అవుతుందన్నారు. ఇది మహిళల జీవన నాణ్యతను గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. ఏడేళ్లుగా సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ రూమా సిన్హా నేతృత్వంలో అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఎండోమెట్రియోసిస్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ సమాజంలో 50 శాతం మంది మహిళలు ఉన్నారన్నారు. సమాజంతో పాటు కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలంటే మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎండోమెట్రియోసిస్ తో సంబంధం ఉన్న నొప్పి, వంధ్యత్వం వంటి సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఎండోమెట్రియోసిస్ అపోహలను తొలగించడంలో సహాయపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎండోమెట్రియోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమతేస్ దాస్ మహాపాత్ర మాట్లాడుతూ పాలీసిస్టిక్ ఓవేరియన్ డిజార్డర్ (పీసీవోడీ) వంటి పరిస్థితులు విస్తృతంగా చర్చించబడుతున్నప్పటికీ, ఎండోమెట్రియోసిస్ గురించి ఇప్పటికీ మాట్లాడడం లేదన్నారు. మొదటి దశ రుగ్మత పరిధిపై వైద్యులకు అవగాహన కల్పించడం, సకాలంలో రోగ నిర్ధారణ అవసరమన్నారు. భారతదేశంలో చాలా సందర్భాలలో రోగ నిర్ధారణ సాధారణంగా ఆలస్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో మెడికల్ కాలేజీ డీన్ కే మనోహర్, సాధారణ ప్రజలు, రోగులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ కళాశాలల నుంచి 150 మంది పాల్గొన్నారు.

# విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయండి

- మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్
- మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం
- యాత్ర పోస్టర్లను ఆవిష్కరించిన నాయకులు



**యాచారం, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి):** ఈనెల 20 నుంచి మార్చి 2 వరకు జరగనున్న బిజెపి విజయ సంకల్ప యాత్రలో భాగంగా విజయ సంకల్ప యాత్ర రేపు యాచారం మండలం చేరుకోనుందని యాత్రను జయప్రదం చేయాలని మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయకులు విజయ సంకల్పయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. రవీందర్ మాట్లాడుతూ రేపు ఉదయం 11 గంటలకు యాత్ర మాల్ కు చేరుకుంటుందని తదుపరి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఎవరో ఒకరు హాజరుకానున్నారని అన్నారు. అన్ని గ్రామాల కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం సంకల్ప యాత్ర కోసం అనుమతి కోరుతూ పోలీస్ స్టేషన్లో పోలీసులకు వినతి అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగిని యాదయ్య, గోగికర్ రమేష్ వీరబొమ్మల శ్రీనివాస్ గుప్త, మారగోని శేఖర్, సాటు మల్లేష్, కొండాపురం నాగరాజు, గడ్డం దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వకపోతే బీజేపీని ఓడిస్తా

జాతీయ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బుదాల బాబురావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి



**బాలానగర్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, లేనిఎడల పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఓడించి తీరుతామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. బుధవారం హైదరాబాద్ అమీర్ పేట్ హరిజనవాడలో మాదిగల జోడోయాత్ర ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగల పంతం బీజేపీ అంతమే ప్రధాన నినాదంతో ముందుకు వెళ్తామని, ఎస్సీ వర్గీకరణ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ పార్టీ 10 సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు వర్గీకరణ చేయకుండా మాదిగల ను కేవలం ఓటు బ్యాంకుకు మాత్రమే బీజేపీ వాడుకుంటుందని, వర్గీకరణ చేస్తామని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణలో స్వయంగా దేశ ప్రధాని మోడీ హామీ ఇచ్చి చివరి పార్లమెంటు సమావేశంలో వర్గీకరణ చేయకుండా కమిటీలతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేయడమేనని, ప్రధాని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం కేవలం 10 శాతం ఉన్న అగ్రవర్ణాల కోసమే పనిచేస్తుందని, 9% ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీల గురించి ఏ నాడు ఆలోచించలేదని, అణగారిన వర్గాలను బీజేపీ పార్టీ తీరని అన్యాయం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ పార్టీకి పుట్టగతులు లేకుండా చేయకుండం కోసం మాదిగ జేఏసీ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మాదిగల జోడయాత్ర ఉమ్మడి పది జిల్లాలలో మాదిగలను బీజేపీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను గ్రామస్థాయికి తీసుకు వెళ్తామని అన్నారు. మాదిగల జోడోయాత్ర అమీర్ పేట్ నుంచి ప్రారంభమై మెదక్ వరకు కొనసాగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జల మల్లికార్జున్, నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బూదాల బాబురావు, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య, మాదిగ రాజకీయ వేదిక అధ్యక్షులు ఒక్కల గడ్డ చంద్రశేఖర్, మహా ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగం నరసింహారావు, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, దళిత దండు రాష్ట్ర అధ్యక్షులు మొగులయ్య, మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ వీరేందర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ప్రసాద్, మాదిగ యూత్ జెసి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నక్క మహేష్, రాష్ట్ర నాయకులు సరస్వతి, విజయలక్ష్మి, గడ్డం శ్రీరామ్, దేవరకొండ నరేష్, గద్దల రమేష్, జోగు గణేష్, మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి జిపిఎలను విద్యార్థులు సాధించేలా కృషి చేయాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్

**మహబూబ్ నగర్ ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి బ్యూరో )** పదవ తరగతి పరీక్షల్లో మంచి జిపిఎ లను విద్యార్థులు సాధించేందుకు కృషి చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బుధ వారం మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన రాంచంద్రపూర్, ధర్మాపూర్, మణికొండ, కోడూరు, కోటకదిర, గాజులపేట, ఫతేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఆత్మీయ కానుక 2డి/3డి డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఆయా పాఠశాలల ప్రధానాచార్యులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహబూబ్ నగర్ జిల్లా ను పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ తప్పకుండా కృషి చేయాలని, అందుకు తగ్గట్టుగానే విద్యార్థులను తర్ఫీదు చెయ్యాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, ఎంఇఓ జయశ్రీ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, వెంకటేశ్వరమ్మ, ఉషా, రవీందర్ గౌడ్, ఖాజా, రహెమాన్, వెంకటమ్మ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ మూకదాడి

- ఏబీవీపీ దాడిని ఖండించిన రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాథోడ్ సంతోష్, కార్తిక్
- నేడు జిల్లా వ్యాప్తంగా ఏబీవీపీ దిష్టిబొమ్మ దగ్ధానికి పిలుపు



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి జెఎన్ టియుహెచ్ క్యాంపస్‌లో ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలు తెలుసుకుందామని వెళ్లిన ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వంపై బుధవారం ఎబివిపి గుండాలు చేసిన దాడిని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ ఖనదించింది. ఈ సందర్భంగా కూకట్ పల్లి జెఎన్ టి యు హెచ్ లో విద్యార్థులు సమస్యలు తెలుకోవడానికి ఎస్ఎఫ్ఐ బృందం విద్యార్థులతో మాట్లాడి వస్తున్న సందర్భంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో ఎబివిపి నాయకులు దిలీప్ మరియు కొంతమంద్ అసభ్య పదజాలంతో ఘర్షణకు దిగుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, ఇతర నాయకులపై దాడిచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షడు మూర్తి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ కూకట్ పల్లి మండల అధ్యక్షుడు సుమంత్ కి బూతులు తిడుతూ 10 నుండి 20 మంది ఎబివిపి నాయకులు దాడి చేసి చొక్కా చించి గాయపరిచారు. ఈ చర్యలను ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. గతకాలంగా జెఎన్టీయుహెచ్ లో ఎబివిపి ఆరాచకాలకు పాల్పడుతుందని, విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ పై ఓర్వలేక దాడులు చేస్తోందని, గతంలో సంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలో దాడులకు పాల్పడ్డారన్నారు. విద్యార్థుల సమస్యలపై నికార్సుగా పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ ఎదుగుదలను ఓర్వలేక భౌతికంగా దాడులు చేస్తున్నారని, నిజంగా ఎబివిపి చిత్తశుద్ధి ఉ ంటే విద్యార్థులు సమస్యలపై పోరాడాలని భౌతికంగా దాడులు చేస్తే సహించబోమని వారు తెలిపారు. ఈ దాడులను నిరసనగా రేపు జిల్లా వ్యాప్తంగా దిష్టిబొమ్మల దగ్ధానికి పిలుపునిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ పిలుపునిచ్చారు. ఇకనైనా దాడుల సంస్కృతి ఎబివిపి మానుకోవాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డి సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**దేవరకద్ర, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)** కోస్గి పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం తలపెట్టిన భారీ బహిరంగ సభకు అడ్డాకుల మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి గంగుల విజయ మోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, సీనియర్ నాయకులు హరిజన్ రాములు, ఎరుకలి బాలయ్య, దశరథ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, జగదీష్ చారి, పౌలు, అడివయ్య, తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన ఎస్సైకి ఘన సన్మానం



**కల్వకుర్తి ఫిబ్రవరి21( ప్రజా జ్యోతి)** ఇటీవల కల్వకుర్తి పోలీస్ స్టేషన్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న సబ్ ఇన్స్పెక్టర్ మాధవరెడ్డి ని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు బుధవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో య- ువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిసా బాలరాజ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి జంగయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బండి సుదర్శన్, తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ



**రాజోలి, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి :** రాజోలి మండలంలోని తూర్పు గార్లపాడు గ్రామంలో బుధవారం బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు అలంపూర్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు రూ. 5 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు దస్తగిరి, మహిళ అధ్యక్షులు రాధిక భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, దేవదాస్, అయ్యపుల్ రెడ్డి, ఎం దేవదాసు, సంజన్న, వెంకటేష్, ప్రభాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు జర్నలిస్టులు కృషి చేయాలి

- జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళే బాధ్యత మాది
- మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో తోటకూర వజ్రెష్ యాదవ్
- సమాజాఅభివృద్ధికి జర్నలిస్ట్‌లు నిరంతరం పాటుపడాలి పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి
- కొత్త ప్రభుత్వం లో జర్నలిస్ట్ లా సమస్యలను అతి త్వరగా పరిష్కరించాలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలుకూరి ఏల్లయ్య,ప్రధాన జనరల్ సెక్రటరీ చిర్ర శ్రీధర్ రెడ్డి





**మేడిపల్లి ఫిబ్రవరి21 ప్రజాజ్యోతి** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను కాపాడేందుకు మీడియా ప్రత్యేక దృష్టి సారించాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు.ఈ మేరకు బుధవారం నాడు "మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ " అధ్వర్యంలో రూపొందించిన 2024 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ గత పాలనలో ఉన్న లోపాల కారణంగానే ప్రభుత్వం మారిందని ప్రజలు కోరుకున్న మార్పుకు అనుగుణంగా ప్రస్తుత ప్రభుత్వ పాలన ఉంటుందనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.ప్రస్తుతం మీడియా పరిస్థితులు మారాయని మారిన పరిస్థితులను ఉపయోగించి జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు.మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యతను నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నియోజకవర్గంలో నేను తీసుకుంటానని అన్నారు.అదే విదంగా నియోజకవర్గంలోని కార్పొరేషన్లు, మండల కేంద్రాలలో శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతు ఈ సందర్భంగా మేయర్ జ్నలిజం అంటే సత్యం కోసం అన్వేషణ, విచారణ, నైతిక ప్రమాణాల పట్ల అచంచలమైన నిబద్ధత మరియు అన్నింటికంటే ముఖ్యంగా సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండటం అని అన్నారు..జర్నలిజం సమాజం యొక్క ఆధునికీకరణ మరియు అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. నేడు జర్నలిజం అనేక సవాళ్ళను ఎదుర్కొంటున్నదని అన్నారు. నైతిక ప్రమాణాలు మరియు వృత్తి నైపుణ్యం యొక్క క్షీణత వల్ల కొంతమంది జర్నలిస్టులు అనుసరించే పని శైలి మరియు సంస్కృతి దీనికి పూర్తిగా విరుద్ధంగా ఉ ండటంతో విశ్వసనీయతకు ముప్పుగా మారింది అన్నారు ఈ కార్యక్రమానికి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కల్వారి ఎల్లయ్య అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి నివేదిక సమర్పించాడు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే - ఐజేయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గడ్డమీది బాల్ రాజు గౌడ్, డీ.వెంకట్ రాంరెడ్డి, బోడుప్పల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్,సీపీఎం మేడిపల్లి మండల కార్యదర్శి ఎన్.సృజన,కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్, బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అసర్ల బీరప్ప,కార్పొరేటర్లు ఎంపల్ల అనంత్ రెడ్డి,కొత్త చందర్ గౌడ్, రాసాల వెంకటేష్ యాదవ్,బింగి జంగయ్య యాదవ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, సుమన్ నాయక్,కో అప్షన్ సభ్యులు బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్, పులకండ్ల జంగారెడ్డి,ఎంసీపీఐ నాయకులు మూడి మార్టిన్, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు దుర్గా, ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారు వీఎస్ఎన్ రెడ్డిఉపాధ్యక్షులు రేగు శ్రీనివాస్, దూడేల విష్ణు గౌడ్,కోశాధికారి రాము యాదవ్,కార్యదర్శి వి సుందర్,కో ఆర్డినేటర్ ఏన్ ఆంజన్ కుమార్,సలహాదారులు జి కుమార్ స్వామి,కార్యవర్గ సభ్యులు చిన్న%శీ% మధు, చిన్న%శీ% గణేష్,డి దయాకర్ రెడ్డి, మరాఠి మచ్చగిరి,ఆర్ నాగిరెడ్డి, జి భాస్కర్ చారి,జె భగీరథ రెడ్డి, సభ్యులు డి నరసయ్య గౌడ్, సి హెచ్ రవి,బైరెడ్డి సందీప్ రెడ్డి, శేరి కర్ణాకర్ రెడ్డి, బైరెడ్డి రాజిరెడ్డి,రఘు తిరుపతి రెడ్డి,కె సురేందర్ రెడ్డి,తెలంగాణ సిద్దులు, నరేందర్ యాదవ్, దుదిమెట్ల సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరగబోయే విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేద్దాం



**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి)** నేడు జరగబోయే విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేద్దాం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ బిజెపి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మన రాజేంద్రనగర్ నియోజక వర్గానికి విచ్చేయుచున్న డాక్టర్ లక్ష్మణ్ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు,మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురలీధర్ రావు, నిర్మల్ శాసనసభ్యుడు మహేశ్వర్ రెడ్డి వారికి ఘన స్వాగతం పలుకుదాం అని బిజెపి నాయకులకు కార్యకర్తలకు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు .రామం జపూర్ నుండి పెద్ద తూప్రా గ్రామం వరకు బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే



రాజోలి, ఫిబ్రవరి 21, ప్రజాజ్యోతి : రాజోలి మండలంలోని తుమ్మిళ్ల పర్యటనలో భాగంగా బుధవారం ముండ్లదీన్నే ప్రాథమికొన్నత పాఠశాలలో బుధవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం వివరాలు, మెనూ గురించి తెలుసుకున్నారు. పాఠశాలలో సమస్యలు, మౌలిక సదుపాయాలు గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి టీచర్లు కృషి చేయాలనీ ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట సబ్ స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం

– కొన్ని గంటలపాటు భారీగా ఎగసిపడిన మంటలు – రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఫోన్‌లో మాట్లాడిన మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

– హైదరాబాద్ నుండి సిద్దిపేటకు హుటా హుటిన చేరుకున్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలు

– సంఘటన స్థలం వద్ద ఉండి ఎప్పటికిప్పుడు ఫైర్ ఆఫీసర్స్, విద్యుత్ అధికారులతో మాట్లాడుతు గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నుండి ఫైర్ ఇంజన్స్‌ను తెప్పించిన హరీష్ రావు





సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని 220/132 %ఎజ% సబ్ స్టేషన్ లో ఒక్కసారిగా భారీ మంటలు ఎగిసి పడ్డాయి. ఈ ప్రమాదంలో మంటలు భారీగా చెలరేగుతుండటంతో విద్యుత్ సిబ్బంది విద్యుత్‌ను నిలిపివేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. సబ్ స్టేషన్ అగ్ని ప్రమాదం సంభవించడంతో సిద్దిపేట పట్టణం అలాగే చుట్టుపక్కల మండలాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మంటలు పక్కన ఉన్న ట్రాన్స్ ఫార్మర్లు కూడా వ్యాపించడంతో అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ సిబ్బంది శ్రమించాల్సి వస్తుంది. విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హైదరాబాద్ నుండి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డిలు ప్రమాదానికి సంబంధించిన పరిస్థితి పై విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తీసుకోవాలని అగ్నిమాపక, మునిసిపల్ అధికారులతో హరీష్ రావు ఫోన్లో మాట్లాడి సిద్దిపేటతో పాటు దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ ల నుండి రప్పించారు. ఫైరింజలతో ఆర్పేందుకు ప్రయత్నించిన మంటలు అదుపులోకి రాకపోవడంతో మంటలను ఆర్పే అగ్ని నివారణ పోమ్ ను ఉపయోగించారు. ప్రజలకు ఇబ్బంది కలవకుండా ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి: అక్బర్ పేట–భూంపల్లి మండలం జంగపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరిగింది. డీఈవోగా దినేష్, ఎంఇఓగా అజయ్ నంద, ప్రధానోపాధ్యాయురాలుగా అఖిల, ఉపాధ్యాయులుగా శ్రావణి,స్నేహ,భవాని, రఫీద్, మహేష్, సాయి తేజ, తదితరులు పాల్గొన్నారు అటెండర్ గా దమ్ము అనిల్ వ్యవహరించాడు. బోధనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు మోర జయప్రద, ఉపాధ్యాయులు భాస్కర్, నాగిరెడ్డి,వెంకటేశం, రవి, సౌజన్య శ్రీకాంత్ రెడ్డి, నిమ్మ సాయిలు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు తల్లి చిత్రపటాన్ని గీసిన

# అంతర్గాం ఎంపియుపిఎస్ విద్యార్థి బాలకృష్ణ

– ప్రభుత్వ బడుల్లో కూడా మెరుగైనా విద్యా ఉంటుంది

సిర్గాపూర్ ఫిబ్రవరి 21(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని అంతర్గాం ఎంపి.యుపి.ఎస్ పాఠశాలలో అంతర్జాతీయ మాతృబాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు రాళ్ళతో చాలా చక్కగా మాతృ బాషా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నాల్గవ తరగతికి చెందిన బాలకృష్ణ అనే విద్యార్థిని తెలుగు తల్లి చిత్రపటాన్ని స్కెచ్ పెన్నులతో గీసి ఔరా అనిపించుకున్నాడు. విద్యార్థిని ఉపాద్యాయుడు ఎం. శివకుమార్, విద్యా వాలంటరీ జెస్సిక ప్రత్యేకంగా అభినందించారు.




# భారతీయ జనతా పార్టీలో చేరిన యువత

– మండల అధ్యక్షుని సమక్షంలో చేరికలు



జహీరాబాద్, ఫిబ్రవరి 21( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గంలోని ఝరాసంగం మండలం ఎల్గొయ్ గ్రామానికి సంబంధించిన కార్యకర్తలు బుధవారం ఉదయం బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి నివాసంలో భారతీయ జనతా పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు బంటు విశ్వనాథ్ ఆధ్వర్యంలో,బిజెపి పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు పడమటి శ్రీనివాస్, పాటిల్, యాదవ రెడ్డి, పరశు రామ్ మరియు నూతనంగా జాయిన్ అయిన కార్యకర్తలు బస్వరాజ్, రవి కుమార్, భక్తప్ప, డాక్టర్ నర్సింలు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కళా వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలుగా గజ్జెల వినోద



హుస్నాబాద్, ఫిబ్రవరి 21 ( ప్రజా జ్యోతి ) : తెలంగాణ ధూమ్ ధామ్ కళాకారిణి నగునూరు గ్రామానికి చెందిన గజ్జెల వినోద ను తెలంగాణ కళావేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షరాలుగా నియమించినట్లు నకిరేకంటి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గజ్జల వినోద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా చక్రాల రఘు ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు నిర్వహిస్తామని తెలిపారు. గత పాలకులు కళాకారులను విస్మరించారని కళాకారుల సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడైనా ఆదుకోవాలని, మరికొందరికి సంస్కృతిక సేనలో ఉద్యోగం కల్పించాలని కోరారు.

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శ



నంగునూరు ప్రజాజ్యోతి: పిఏ సి ఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి సోదరుడు, వెంకటాపూర్ గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు ఎల్లంకి వెంకట్ రెడ్డి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు బుధవారం పరామర్శించారు. శోకసంద్రం లో ఉన్న కుటుంబాన్ని ఓదార్చి మనో ధైర్యాన్ని ఇచ్చారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, మాజీ గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు కీ.శే.బండి వెంకటయ్య తండ్రి బుధవారం మృతి చెంద గా మృత దేహానికి నివాళ్లు అర్పించారు.నంగునూర్ సాక్షి రిపోర్టర్ తులసి బంధువులు ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా పాలమాకుల లో తులసి ని పరామర్శించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అదేవిదంగా పాలమాకుల గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త అసర్ల యాదగిరి తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ దువ్వల మల్లయ్య, పిఏసిఎస్ చైర్మన్ కోలా రమేష్ గౌడ్ ,బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆడపడుచులకు ఆర్థిక చేయూత

– మహిళలు ఆర్థికంగా ఎదగాలి

– తడ్కపల్లి గ్రామంలోని 15మంది మహిళలకు కుట్టు మిషన్స్ పంపిణి చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :**మహిళలు గొప్ప చైతన్య స్ఫూర్తి ఉంటుందని మహిళలు ఆర్థికంగా ఎదగాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామం లోని 15 మంది మహిళ లకు ఇటీవల ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చామని, వారికీ ఉచితంగా కుట్టు మిషన్ కూడా పంపిణి చేయడం చాలా సంతోషం గా ఉందన్నారు. గ్రామం లో జ్యూట్ బ్యాగ్ ల తయారు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని, మహిళ లు ఆర్థిక చేయూత గా ఈ కుట్టు మిషన్స్ ఇస్తున్నామని చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు.



# ఉపాధి హామీ పథకం పై సామాజిక తనిఖీ



**చిన్నకోడూర్ ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి):** ఉపాధి హామీ పథకంలో మరింత మంది కూలీలను పెంచాలని డి ఆర్ డి .ఓ బాలకిషన్ ,ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి .సామాజిక తనిఖీ లో భాగంగా మంగళవారం రోజు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి వందరోజుల పనిని కల్పించాలని సూచించారు. అంతకుముందు మండలంలోని 25 గ్రామపంచాయతీలలో 22 ఏప్రిల్ 1 నుంచి మార్చి 31. 2023 వరకు రూ. 490 కోట్లతో చేపట్టిన 861 రకాల ఉప్పదా మీ పనులపై సామాజికత్వానికి నిర్వహించారు. సుమారు పదిహేను రోజుల ముందు నుంచి గ్రామాలలో తనిఖీ బృందం పలు రకాల రికార్డులను పరిశీలించింది. ప్రజా వేదికలో సిబ్బంది నుంచి రికవరీ. జరినమ కలిపి మొత్తం రూ. 69.51 విధించారు. కార్యక్రమంలో ఏపీడీలు ,శివాజీ ,సతీష్, అంబుడ్స్ మెన్ ,ఆరిప్. డివిఓ. ప్రభాకర్ ,జేక్యూసివో, సంతోష్ రెడ్డి ఎస్ఆర్పి రంజిత్ డిఆర్పీలు విఎస్ఏలు, ఎంపీడీవోలు జనార్దన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం



**రాయపోల్: ఫిబ్రవరి21 ( ప్రజా జ్యోతి):** విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్లి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను సక్రమంగా విని 10వ తరగతి విద్యార్థులు పది పరీక్షల్లో 10/10 సాధించి పాఠశాలలను జిల్లాలో ముందంజలో ఉంచి 100% ఉత్తీర్ణత సాధించాలని రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని రాంసాగర్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రతిరోజు ఉపాధ్యాయులు నిర్వర్తించే బాధ్యతలను విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించడం వలన వారిలో క్రమశిక్షణ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించబడతాయని చెప్పారు. ఉత్తమంగా బోధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందించడం జరిగింది. స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారగా ఈ కార్యక్రమంలో డీఈఓ గా అనుష, ప్రధానోపాధ్యాయులుగా పి అఖిల ఎంఈఓ గా బి అనూష, డిప్యూటీ డీఈవోగా పి శ్రావణి, ఎంఎన్ఓ గా కే అనుష సీఈవో గా వచ్చే కావ్య, ఎస్ ఓ అర్చన, ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ రాంసాగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు వై గోవర్ధన్, రాజ్ కుమార్, నరేందర్ రెడ్డి, కిషన్, సావిత్రి, సవిత ఈశ్వర్, పిటి అనిఫ్, సిఆర్పి స్వామి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ పరిజ్ఞానం జీవన విధానంలో భాగమైంది

– సిద్దిపేట నియోజకవర్గంలో పదిలో ప్రథమ స్థానంలో నిలవాలి

– మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హై స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ను ప్రారంభించారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ పాఠశాల దినదిన అభివృద్ధి జరుగుతుందన్నారు. గతంలో ఈ పాఠశాల వర్షం వస్తే పెచ్చులు ఉడుతాయని బంద్ చేసేది, నేడు కార్పొరేట్ స్కూల్ నీ తలదన్నేలా ఉంది.అన్నారు 50లక్షల సిఎస్ఆర్ నిధులతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. త్వరలోనే ఈ పాఠశాలకు కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ ను ఏర్పాటు చేస్తామన్నారు.రాబోయే కాలం మొత్తం కంప్యూటర్ కాలమే కావున విద్యార్థులు వీటిని వినియోగించుకోవాలి.అన్నారు కంప్యూటర్ పరిజ్ఞానం జీవన విధానం లో భాగమైంది.అని ఎక్కువ మంది ఆడపిల్లలు చదివే పాఠశాలఈసారి ఈ పాఠశాల పదవ తరగతి లో వందశాతం పలితాలు సాధించాలి.అన్నారు మీరు బాగా చదవండి భవిష్యత్ మీ చేతిలోనే ఉంది అన్నారు మీరు నాకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ పదిలో 10 %స్త్రజూఖ%, 100 శాతం మార్కులు సాధించాలి.అన్నారు నీటిని వృధా చేయవద్దు, అవసరం మేరకే వాడుకోవాలి అన్నారు ఈ కార్యక్రమం లో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెరుకు రాజనర్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం వెళ్తున్న ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీస్ ఏర్పాట్లను పరిశీలన

– హుస్నాబాద్ సిఐ కిరణ్, ఎస్సై మహేష్



**హుస్నాబాద్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ బస్టాండ్ నుండి మేడారం వెళ్తున్న ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీస్ ఏర్పాట్లను డిపో మేనేజర్ తోకలిసి సిఐ కిరణ్, ఎస్సై మహేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా బస్సులను సరైన ప్రణాళికతో నడిపించాలని డిపో మేనేజర్ కు సీఐ కిరణ్ సూచించారు. ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉన్నందున బస్సులను జాగ్రత్తగా నడపాలని డ్రైవర్లకు తెలియజేశారు. బస్సులో సరిపడా మాత్రమే ప్రయాణికులను తీసుకెళ్లాలని, అధిక ప్రయాణికులతో బస్సులు నడిపించ వద్దని తెలిపారు. జాతర ముగిసేంతవరకు బస్సుల రాకపోకలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బస్సులను నడపాలని కోరారు.




# సీఎంఆర్ ఎఫ్‌తో పేదలకు మేలు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మౌలాలి, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి ):** అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు, సీఎంఆర్ఎఫ్ (సీఎం సహాయ నిధి) ఎంతో ఉపయోగకరమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మౌలాలి డివిజన్ కు చెందిన రాణి లావణ్య గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధ పడుతుంది.తన ఆర్థిక పరిస్థితి బాగా లేక పోవడంతో బాధితురాలు, స్థానిక బీఆర్ ఎస్ నాయ కుల ద్వారా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని సంప్ర దించింది. దీనికి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేయించారు. దీనిని పరిశీలించిన సీఎం, తన రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితురాలు వైద్య చికి త్స కోసంరూ 1,10,000/- మంజూరు చేశారు. సంబంధిత ఎల్ఓసి పత్రాన్ని బుధవారం ఎమ్మెల్యే, తన క్యాంప్ కార్యాలయంలో బాధి తురాలు రాణి లావణ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ..బాధితురాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పేదలు 'సీఎంఆర్ఎఫ్' ను సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 21, (ప్రజాజ్యోతి):** మల్కా జిగిరి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలలో నూతనంగా చేపట్టిన అభి వృద్ధి పనులను వేగ వం తం చేయాలని స్థానిక కార్పొరేటర్ ఉరవపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. బుధవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని చాణు క్యపురి కాలనీలో రూ 28 లక్షల ఖర్చుతో నూతనం గా చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్, అధికారులతో కలిసి పరి శీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ..డివిజన్ పరిధిలోని పలు కాలనీ లు, బస్తీల్లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పను లను త్వరగా పూర్తి చేయాల న్నారు. రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించ డం తప్పని సరి అన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి సాధ్యమైనంత త్వరగా వినియోగంలోకి తీసుకుని రావాలని ఆయ న కాంట్రాక్టర్, అధికారుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ మహేష్, ఏఈ దీపక్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, గుత్తేదారుడు రవి, కాలనీ వాసులు వినోద్,అబ్రహం, చైతన్య,రవి, మూర్తి, సుబ్బారావు, సురేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

### – జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి

**చిగురుమామిడి: ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)** విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఒత్తిడికి గురి కాకుండా పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువు ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చాన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదవి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాసరెడ్డి, జెడ్పిటిసి గీకురు రవీందర్,ఎంపీడీఓ బాసం మధుసూదన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే నా లక్ష్యం: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

### – కోస్గి పట్టణంలో సుమారు 4400 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు













**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి21:** ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో సుమారు 4400 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా కోస్గి పట్టణానికి చేరుకొని ఫుట్ బాల్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన మహిళ స్వయం సహాయక సంఘాల ఆత్మీయ సమావేశానికి హాజరుకాగా, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అక్కడే ఏర్పాటుచేసిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి వారితో ముచ్చటించారు.అనంతరం మహిళా సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశం లో వారితో ముఖాముఖి మాట్లాడారు.వివిధ మహిళా సంఘాల తరఫున, శ్రీదేవి, పోలేపల్లి గ్రామం నుండి పద్మమ్మ, కోసిగి మండలం ఈజీపూర్ నుండి వికలాంగురాలైన మొగులమ్మ ,వికారాబాద్ జిల్లా హుస్నాబాద్ గ్రామానికి చెందిన వసంత, దౌల్తాబాద్ చెందిన యశోదమ్మ,శ్రీదేవి

లు వారు మహిళ సంఘాలలో చేరి సాధించిన విజయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించారు.హజమ్మ జోగిని వ్యవస్థ పై మాట్లాడారు.వారితో ముఖాముఖి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని అని అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలను అభివృద్ధిలో భాగస్వాములను చేస్తామని తెలిపారు. కుటుంబం ఆర్థికంగా బాగుపడాలంటే ఆడపిల్లల చేతిలో నగదు ఉండాలన్నదే తమ ఉద్దేశం అని ,దీనిని దృష్టిలో ఉంచుకొని సంఘాలను బలోపేతం చేస్తామన్నారు. ఇదివరకే మహిళా సంఘాలకు రాష్ట్రంలోని పాఠశాలలు, రెసిడెన్షియల్ కళాశాలలు, హాస్టల్ల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని అప్పగిస్తామని తెలపడం జరిగిందని, దీంతో పాటు నూతన మిషన్లు ఇస్తామని,ఆర్థిక సహకారం అందిస్తామని,దీంతో గ్రామీణ మహిళలు బలపడతారని తెలిపారు.గతంలో కోస్గి ప్రాంతంలో మహిళా సంఘాలు కందులను కొనుగోలు చేసి ఒక్కొక్కసారి నష్టాలను చవి చూశారని ,ఇప్పుడు అలా కాకుండా ఐకెపి ద్వారా రుణాలను ఇవ్వడమే కాకుండా, ఐకెపి సంఘాలను బలోపేతం చేస్తామని, పంటలన్నింటిని ఐకెపి ద్వారా కొనుగోలు చేస్తామని, బట్టలు కుట్టే పనితో పాటు, ఇతర పనులు కల్పిస్తామని తెలిపారు. కొడంగల్ ప్రాంతానికి 4000 కోట్ల రూపాయలతో కృష్ణాజిల్లాలను తీసుకురానున్నామని, 500 కోట్లతో రహదారులను తేవడమే కాకుండా, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు వంటి అన్నింటిని ఈ ప్రాంతానికి తీసుకువచ్చామని,, భవిష్యత్తులో రాష్ట్రంలో ఇతర ప్రాంతాల నుండి కొడంగల్ కు వచ్చి విద్యను అభ్యసించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు.12 కోట్ల రూపాయలతో జూనియర్ కాలేజ్ తీసుకువచ్చామని, బిసి వెల్ఫేర్ పాఠశాలను, కోసిగిలో డిగ్రీ కళాశాల వెటర్నరీ కళాశాలను తీసుకురావడం జరిగిందని పిల్లలను బాగా చదివించినప్పుడే మనం బాగుపడతామని, అందువల్ల బాగా చదివించాలని పిలుపునిచ్చారు. గతంలో ఈ ప్రాంతంలో చదువుకునేందుకు అవకాశాలు లేవని ఇప్పుడు అన్ని అవకాశాలను కల్పిస్తామని అన్నారు. కోసిగి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా కోస్గి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి 4400 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. పోలేపల్లి ,హుస్నాబాద్ గ్రామాలకు మహిళా సమాఖ్య భవనాలను మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 177 కోట్ల ,53 లక్షల, 97 వేల రూపాయల చెక్కును 3083 మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. కోస్గి పట్టణానికి నారాయణ రెడ్డి అనే వ్యక్తి అందించిన అంబులెన్స్ ను ప్రారంభించారు.రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లురవి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి ,శాసనసభ్యులు ఏన్నం శ్రీనివాసరెడ్డి, వంశీకృష్ణ ,చిట్టెం ఫర్నికా రెడ్డి,వకిటి శ్రీహరి, కసిరెడ్డి నారాయణరెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా, కమిషనర్ అనిత రామచంద్రన్, ఆథేర్ సిన్హా, ఉమర్ జలీల్, నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు హాజరయ్యారు.